



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైయస్ఆర్ కడప మరియు అన్నమయ్య జిల్లా

శుక్రవారం 09 జనవరి 2026

పేజీలు - 08


## ఉత్సవ విగ్రహాల్లా..
# పాలకమండలి సభ్యులు

**సంతకాలు చేసి వెళ్లేందుకేనా మేము**

**మున్సిపల్ పనితీరుపై సభ్యులు ఆగ్రహం**

**అజెండా పత్రాలు చించివేత**





ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: స్థానిక పురపాలికలో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొందని కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా వారికి సమాచారం ఇవ్వకుండానే అధికారులు పనులు చేపట్టడంతో తాము నామ మాత్రంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయామని మారిపోయామని పలువురు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చోటుచేసుకుంది. గురువారం మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ తాము కోరిన అభివృద్ధి పనులు చేపట్టని అధికారులు ఇష్టరాజ్యంగా తమకు తెలియకుండానే పనులు చేస్తుండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తమ వార్డులలో కనీస గౌరవం లేకుండా పోతోందని ఆయన తీరని ఆవేదన వ్యక్తం చేస్తూ ఒక దశలో అజెండా ప్రతులను చించిపడేశారు. వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ మాట్లాడుతూ పట్టణంలో ఇంటి పన్నులు చెల్లించని వారు ఇతర వార్డులలో లేరా అని ప్రశ్నించారు. కేవలం 2,3 వార్డులలో వార్డులలో మాత్రమే పన్ను బకాయిల పేరిట కులాయి కనెక్షన్లు కులాయి కనెక్షన్లు తొలగించడం ఏమిటని ఆమె గట్టిగా ప్రశ్నించారు. కౌన్సిలర్ ఆలీ మాట్లాడుతూ తాను పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా వార్డు సమస్యలను తీసుకువెళ్లడం జరిగిందని అయినప్పటికీ తాము కోరిన పనులు కాకుండా వేరే పనులు తమకు తెలియకుండానే చేపట్టడం పట్ల విచారణ వ్యక్తం చేశారు. తాము ఏమి కోరిన నిధుల కొరత ఉందంటూ అధికారులు సమాధానాలు చెప్పటం పరిపాటిగా మారిందని ఆయన సభ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ ఎర్రికల రెడ్డి తమ వార్డులలోనీ ..మిగతా 2పేజీలో

## రాజముద్రతో పట్టాదారు
# పాస్ పుస్తకాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన జగన్మోహన్ రాజు**



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాలపై ప్రజల్లో వ్యక్తమైన తీవ్ర అసంతృప్తిని కూటమి ప్రభుత్వం పరిగణలోకి తీసుకునీ,వాటి స్థానంలో అధికారిక రాజముద్ర ఉన్న పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు ఒంటిమిట్ట మండలం నారాయణరాజుపేట గ్రామం నందు పర్యటిస్తూ మండల తాహసిల్దార్ తో కలిసి పట్టాదార్ పాస్ పుస్తకాల ..మిగతా 2పేజీలో

# హెల్మెట్ పెట్టు పెట్రోల్ పట్టు

**డిఎస్పీ శ్రీనివాస రావు**



చిట్వేలి, మేజర్‌న్యూస్ 7లో

## అట్లూరు తహసీల్దార్ కార్యాలయంలో
# విందు భోజనాలా...?

**వంటశాలను తలపిస్తున్న కార్యాలయం**

**చేపలకూర పై పెట్టిన శ్రద్ధ ప్రజల సమస్యలపై పెట్టండి మహాప్రభో.. ప్రజలు**



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల తహసీల్దారు కార్యాలయంలో గురువారం సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు వచ్చిన మండల ప్రజలకు ఓ వింత పరిస్థితి ఎదురయింది వివరాల్లోకి వెళితే తహసీల్దారు కార్యాలయం లోపలనే ఇద్దరు మహిళా విఆర్ఏలు చేపల వంటకాన్ని గ్యాస్ పై వండడాన్ని చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఇది తహసీల్దార్ కార్యాలయమా లేక హెూటలా అనే ప్రశ్నతో ప్రజలు చర్చించుకుంటున్నారు కార్యాలయం వెలుపల ఆవరణంలో చేపలను శుభ్రం చేస్తూ ఆఫీసులోనే చేపలు కూరను వండడాన్ని ప్రజలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. విఆర్ఏలకు విధులు లేవా వారితో వంట వండించడం ఏంటంటూ విఆర్ఏలు ఉండేది దీనికేనా అంటూ కార్యాలయానికి వచ్చిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా ..మిగతా 2పేజీలో

## మదనపల్లె కోర్టుకు బాంబు
# బెదిరింపు కాల్స్

**అప్రమత్తమైన పోలీసులు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా,మదనపల్లె కోర్టులో బాంబు పెట్టినట్లు గురువారం బెదిరింపు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ సూచనల మేరకు సీఐలు రవి నాయక్, కళా వెంకటరమణ, ఎస్ఐలు సిబ్బందితో వచ్చి, న్యాయమూర్తులను, న్యాయవాదులను, కోర్టు సిబ్బందిని, కక్ష్యదారులను బయటకు పంపించారు.కోర్టు ఆవరణలో పోలీసులు,బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు.హై అలర్ట్‌ను ప్రకటించడంతో పట్టణంలో ఉద్రిక్త వతావరణం నెలకొంది.మదనపల్లె కోర్టు సముదాయంలోని అన్ని కోర్టుల ప్రాంగణంలో పోలీసులు అనువణువునా గాలించి క్షణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎక్కడా బాంబు ఉన్నట్లు ఆచూకి తెలియక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా
# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**క్యూఆర్ కోడ్ ద్వారా భూమి, భూ యజమాని వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు**

**దేవలపల్లి గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**కలకడ మేజర్‌న్యూస్:** పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని, భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలకడ మండలం దేవలపల్లి గ్రామంలోని గ్రామ సచివాలయంలో నిర్వహించబడిన పట్టాదారు పారసీ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను, వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో ..మిగతా 2పేజీలో

## అట్లూరు తహసీల్దార్ కార్యాలయంలో విందు భోజనాలా

(మొదటి పేజీ తరువాయి)



సకాలంలో సమస్యలను పరిష్కారం చేసే దిశగా పనిచేయాలని పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం , పంచాయతీరాజ్, అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ఓవైపు అధికారులకు పలుమార్లు చెబుతుంటే అట్లూరు తాసిల్దార్ కార్యాల యంలో మాత్రం అధికారులు చేపల కూరపై నిమగ్నమయ్యారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలపై దృష్టి పెడితే పరిష్కారం అవుతాయి కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయాన్ని తనిఖీ చేయాలని కోరుతున్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

(మొదటి పేజీ తరువాయి)



పంపిణీ కార్యక్ర మాన్నికి ముఖ్యఅతిథిగా హాజరై చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఈ సర్వే పూర్తయిన తర్వాత రాజముద్రలతో కూడిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నూతన విధానం ద్వారా భూమి యజమానులకు పూర్తి హక్కులు లభిస్తాయని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసి ముద్దుకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,మండల స్థాయి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మకుంట్ల ఈశ్వరయ్య. టిడిపి మండల యూనిట్ ఇంచార్జ్ కదిరి చంద్రపాల్ మాజీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు సలాబాదు బుజ్జి , అధికారులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతామన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్.. పలువురు లబ్ధిదారులతో... పట్టాదారు పాసుపుస్తకం లో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా లేక ఏమైనా తప్పులు ఉన్నాయా, ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను అడగగా సరైన వివరాలను చేర్చి ఉన్నారని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ మహేశ్వరి భాయ్ మాట్లాడుతూ... నూతన పట్టాదారు పాసు పుస్తకాలను లబ్ధిదారు కానీ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి పాత పుస్తకాన్ని ఇచ్చి నూతన పట్టాదారు పాసు పుస్తకాన్ని తీసుకోవచ్చని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు కూలంకషంగా వివరించారు. ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మరియు ఇతర వివరాల్లో తప్పులుంటే వెంటనే అర్జి పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మండల స్థాయి అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాల్లా పాలకమండలి సభ్యులు

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. మున్సిపల్ కమిషనర్ శేష ఫణి మాట్లాడుతూ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో వచ్చే నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాబోయే ఏడాదికి నిధుల పనుల ప్రతిపాదనలపై బడ్జెట్ ను రూపొందించామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఈలు, రెవెన్యూ ఆర్ ఐ ప్రమీల, విద్యుత్ ఏడి కిరణ్ కుమార్ లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు .

## బుడ్డ శెనగ ప్రీమియం కొరకు ఆన్లైన్‌లో అవకాశం కల్పించాలి

### వేముల మండలం కన్వీనర్, ఎంపీపీ



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండల వ్యాప్తంగా రైతులు రబీ 2025-26 కి సంబంధించి సాగుచేసిన బుడ్డ శెనగ పంటకి బీమా ఇన్సూరెన్స్ చేయించుటకు రైతులకు ఆన్లైన్‌లో అవకాశం లేదు అని వెంటనే అవకాశం కల్పించాలి అని వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ కోరారు.వేముల మండలంలోని స్థానిక వేములలో ఉన్నటువంటి మండల వ్యవసాయ కార్యాలయం నందు గురువారం మండల వ్యవసాయ అధికారి ఓబులేష్ నీ రైతులతో కలిసి వినతి పత్రాన్ని వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల లో బుడ్డ శనగ పంట కోతకు కూడా వస్తుందని కానీ బుడ్డ శెనగ పంటకి బీమా ఇన్సూరెన్స్ చేయించుటకు వెబ్ సైట్ లో అవకాశం కల్పించలేదనీ దీనితో రైతులు చాలా నష్ట పోయే అవకాశం అలాగే ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది అని కావున తక్షణమే ఆన్లైన్ లో ప్రీమియం చెల్లించేందుకు అవకాశం కల్పించాలి అని వారు అన్నారు. అంత కాకుండా వేముల మండల వ్యాప్తంగా మెజార్టీ రైతులు ఉల్లి పంట సాగు చేశారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం 20% మంది రైతులకు కూడా అందలేదు అని ఈ విషయాన్ని పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి నష్ట పోయిన ప్రతి ఉల్లి రైతుకు నష్ట పరిహారం వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని రైతుల తరపున వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రామిరెడ్డి,కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్,భాస్కర్ రెడ్డి, సర్పంచ్ అర్జున, వెంకట రామిరెడ్డి,రాఘవ రెడ్డి, వై సూర్యుడు,గంగయ్య, డీలర్ గంగిరెడ్డి,వైస్ సర్పంచ్ జర్మియా,ప్రసాద్ రైతులు ప్రజలు నాయకులు ఉన్నారు.

## మినీ గోకులాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని సోములవారి పల్లె పంచాయతీ సోములవారి పల్లె గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు బైరగాని సుగుణ, బత్తల లక్ష్మ పేరు మీద మంజూరైన నూతన పశువుల షెడ్డు నిర్మాణాలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.సి. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, సోములవారి పల్లె మాజీ సర్పంచ్ సాంబశివుడు, ఎండివో సూర్యనారాయణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి ధనుంజయ రెడ్డి, ఏపీఓ మహేశ్వర్ రెడ్డి, బత్తల శేఖర్, పామిడి సురేంద్ర, పోడమల శ్రీనివాసులు, పోడమల చంద్ర, పోడమల కృష్ణ, పోడమల ఆంజనేయులు, ఇల్లూరు వెంకటేష్, తాటి సుబ్బయ్య, బడుగు శివ, గూటం అన్నయ్య, గూటం రవి, తాటి పరందాముడు, పిల్లకత్తుల వెంకటేష్, పాపనబోయిన సుదీష్, పల్లేటి రాముడు, మోహన్, హనుమంత్ రెడ్డి, సోములవారి పల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### నిబంధనల పాటింపుతో ప్రమాదాలకు దూరం
### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు
### సీఐ విశ్వనాథ్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సీఐ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో పాఠశాల, కళాశాల, వాహనాల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని నిర్దేశించిన వేగాన్ని పెంచకుండా వాహనాలు నడపాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని గుర్తించి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆల్ ఫ్రీద్ , కానిస్టేబుల్ సుబ్బయ్య, చంద్ర, ఓబులేష్ లతోపాటు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశించారు. ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చి, వారి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. బాధితుల విన్నపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు,

## డిప్యూటీ డెమోగా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్న లత



**పులివెందుల మేజర్‌న్యూస్:** యుపిహెచ్‌సి నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేసిన ఆరోగ్య విద్యాధికారిణి ఆర్. ప్రసన్నలత ప్రమోషన్ పై కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నందు డిప్యూటీ డెమోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ కాజా మొద్దిన్ మాట్లాడుతూ వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రసన్న లత ప్రజలకు అద్భుతమైన అవగాహన కార్యక్రమాలు,మరియు నగరిగుట్ట పెరఫార్మెన్స్ లీస్ట్ లో వున్న ధాన్నిఇంప్రూవ్ మెంట్ జరిగిందనీ కొనియాడారు. అదేవిధంగా తన శేష జీవితంలో మరిన్ని కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిరు సత్కారంతో దుశ్యాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేహా ప్రత్యూష, డాక్టర్ శాంతి కుమార్, సూపర్వైజర్ సతీష్ కుమార్ ఏఎన్మ్స్, ఆశా,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనరాజుపల్లిలో పంచలోహ విగ్రహాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** ఒంటిమిట్టమండలంలోని కోనరాజు పల్లి గ్రామం అరుంధతి వాడ ప్రజలు పుణ్యం చేసుకున్నారని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. కోనరాజుపల్లిలో బయటపడ్డ పంచలోహ విగ్రహాలను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాయ కర్పూరం సమర్పించి, స్వామి వారికి నమస్కరించుకున్నారు. ఆయన వెంట టీడీపీ మాజీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి పాల్గొన్నారు.

## కడప జిల్లా ఎస్పీని కలిసిన యల్లటూరు శ్రీనివాసరాజు



**రాజంపేట మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నుండి రాజంపేట ను కడప జిల్లాలోకి విలీనం చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ను గురువారం పుష్పగుచ్చం శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు వారితోపాటు జనసేన నాయకులు, మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ జెడ్పిటిసి షబ్బీర్ అహ్మద్, బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, విశ్రాంత పోలీసు అధికారి కడిమెల్ల శ్రీనివాసరాజు , పెనిగలపాటి పిచ్చయ్య నాయుడు, వినోద్ వర్మ, జనసేన మీడియా కోఆర్డినేటర్ చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో గురువారం సాయి డిగ్రీ కళాశాలలో సంప్రదాయ వాతావరణంలో సంక్రాంతి సంబరాలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కళాశాల విద్యార్థులందరూ సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, అందరితో ఆనందాలను పంచుకున్నారు.విద్యార్థినీ విద్యార్థులు వివిధ సంప్రదాయ ఆటలు, గోబ్బేమ్మ పాటలు, కోలాటం పాటలు, చెక్క భజన పాటలు లాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆనందంగా అందరితో గడిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య కూడా సంప్రదాయ వస్త్రధారణలో కార్యక్రమానికి హాజరై, విద్యార్థులందరిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.కళాశాల అధ్యాపకులు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంక్రాంతి సంబరాలు కళాశాలలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతాయని , అందరు స్వీట్స్ పంచుకొని ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య ఆనందం వ్యక్తం చేసినారు.

## ఐకమత్యంతో ముందుకు సాగిన మత్స్యకార సహకార సంఘాలు

### ఆప్కాబ్ చైర్మన్ గా యాదగిరి రాంప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక - జిల్లా బెస్త సంక్షమ సంఘం అధ్యక్షుడు మడితం రమణ హర్షం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు ఐకమత్యం చాటడం శుభపరిణామమని అన్నమయ్య జిల్లా బెస్త సంక్షమ సంఘం అధ్యక్షుడు మడితం రమణ హర్షం వ్యక్తం చేశారు.గురువారం ది మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు మత్స్యకార నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మడితం రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సహకార సంఘాల ఎన్నిక బుధవారం విజయవాడలో రాష్ట్ర ఫిసిరిస్ కార్యాలయంలో జరిగింది.ఇందులో 13 జిల్లాల చైర్మన్లు కడపకు చెందిన యాదగిరి రాంప్రసాద్ ని ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి యాదగిరి రాంప్రసాద్ ఆప్కాబ్ చైర్మనుగా నియామక పత్రాన్ని అందజేశారు.అంతకు ముందు ఆప్కాబ్ తాత్కాలిక చైర్మన్ గా కొనసాగాలని జీవో నెంబర్ 417తో బిఎస్ నవీన్ కుమార్ ని కొనసాగించడం జరిగిందన్నారు.అప్పుడు సైతం రాయలసీమ వ్యక్తిని కేటాయించడం పట్ల తాము సంతోషాన్ని వ్యక్తం చేశామని,ప్రస్తుతం రాయలసీమ వ్యక్తి అయినా కడపకు చెందిన యాదగిరి రాంప్రసాద్ ఏకీగ్రీవం కావడానికి తాము పూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు.కడప జిల్లా చెందిన వ్యక్తిని ఆప్కాబ్ చైర్మనుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకి మా సామాజిక వర్గంలో ప్రతి జిల్లా డి.ఎఫ్.ఎస్.సి చైర్మన్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వానికి




మత్స్యకారులంతా రుణపడి ఉంటామన్నారు.అనంతరం గౌరవ అధ్యక్షులు టి.కృష్ణమూర్తి మాట్లాడుతూ మత్స్యకారుల వెనుకబాటుతనాన్ని గుర్తించి బెస్తలను ఎస్టీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.బెస్తల సంక్షమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.నూతన చైర్మన్ మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షమ పథకాలు వర్తించేలా కృషి చేయాలని,మత్స్యకారులను అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురేంద్రబాబు,అడ్వకేట్ సి.వి మూర్తి,రమణ,కేవి రమణ,నవీన్ కుమార్,కామేశ్వర,దొరస్వామి, శ్రీనివాసులు, వినయ్ కుమార్,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### - బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి - విద్యార్థులకు యువజన దినోత్సవంపై పలు కార్యక్రమాలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన వ్యవహారాల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో ఈనెల 12వ తారీకున స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జరుపుకోబోనున్న జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు."లైఫ్ మెసేజ్ అఫ్ స్వామి వివేకానంద ఆన్ క్యారెక్టర్ బిల్డింగ్,వికసిత్ భారత్-2047,రోల్ ఆఫ్ యూత్ ఇన్ ది సొసైటీ బిల్డింగ్,డ్రగ్ అడిక్షన్ - ఇట్స్ అఫెక్ట్సు అనే అంశం మీద వ్యాసరచన,వక్తృత్వం,చర్చాకార్యక్రమం మొదలైన విభాగాలలో ఈ పోటీలు నిర్వహించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కు చెందిన దుర్గ వివేకానందుని జీవిత ఘట్టాలను వివరించి



విద్యార్థులను చైతన్యపరిచారు.కార్యక్రమం లో జిల్లా స్టెప్ అధికారులు వి.వి.నారాయణ,ఫల్గుణ,కళాశాల అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ శ్రీనివాస్ డేరంగ్,డాక్టర్ జి.చిన్నారెడ్డి తదితరులు,పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం చివరలో పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు,మెమెంటోలు అందజేశారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణ మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,వైసీపీ నాయకులు సందీప్ రెడ్డి, లోహిత్ రెడ్డి, తరుణ్ రెడ్డిలు గురువారం విజయవాడలోని తాడేపల్లి నందు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా నియోజవర్గం మరియు పట్టణంలో పలు విషయాలపై వారు చర్చించారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,అక్రమ కేసులకి అదేరపడకండి అని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి 2029లో హ్యాట్రిక్ విజయాన్ని అందజేసే విధంగా కృషి చేయాలని, అలాగే నా తమ్ముడు సమానుడైన ఎంపీ మిథున్ రెడ్డిని 2029లో అత్యంత భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని,వారి దౌర్జన్యాలు,అరాచకాలపై పోరాడి ప్రజల పక్షన నిలవాలని సూచించారన్నారు.కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సానుకూలంగా మలుచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పెద్దిరెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని,కావున వైసిపి శ్రేణులంతా పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## కోనరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో అత్యధికంగా 19 మంది బాల బాలికలు

### అంగన్వాడి టీచర్ పద్మావతి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట మండల కోన రాజు పల్లి లో అంగన్వాడి కేంద్రంలో అత్యధికంగా 19 మంది బాల బాలికలు ఉన్నారు పిల్లలకు ఎటువంటి సౌకర్య లోపం లేకుండా మెనూ ప్రకారం వారికి భోజన వసతి కల్పించి పిల్లల తిండి విషయంలోగాని చదువు విషయంలో గాని వారికి ఎటువంటి లోపాలు లేకుండా బాల బాలికలను ఎంతో శ్రద్ధగా వారిని చూసుకుంటున్నారు. అంగన్వాడీ టీచర్ పద్మావతి మరియు అంగన్వాడి ఆయా. షఫీ యాలు అంగన్వాడి కేంద్రంలో ఉండే 19 మంది బాల బాలికలను తమ సొంత బిడ్డలుగా భావించి వారికి ఎటువంటి అసౌకర్యాలకు చోటు లేకుండా మెనూ ప్రకారం భోజన వసతులు కల్పిస్తూ వారిని సొంత బిడ్డల భలే ఆదరించి పిల్లల తల్లిదండ్రుల మనలను పొందుతున్నారు కోన రాజు పల్లి లోని అంగన్వాడి బాల బాలికల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్ పద్మపై ప్రశంశల వర్షం కురిపిస్తున్నారు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పద్మావతి లాంటి టీచర్లు ఉంటే పిల్లలు భవిష్యత్తులో రాణిస్తారని కోన రాజు పల్లి ప్రజలు అంటున్నారు.



వేములలో నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

# టిటిడి మీద పగ పట్టిన జగన్ పార్టీ



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ వారు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించారని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో మద్యం బాటిల్ దొరికినాయి అని తిరుమలలో మద్యం తాగుతున్నారని వైకాపా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని పోలీసులు విచారణ చేస్తే ఆ మద్యం బాటిళ్లను తీసుకొని పోయి తిరుమలలో వేసినది వైసీపీ పార్టీ సోషల్ మీడియా వైసిపి పార్టీ నాయకుడే అని తేలిందన్నారు. తిరుమల మీద ఎందుకు ఇంత కక్ష కడుతున్నారు వైసీపీ పార్టీ వారు అర్థం కావడం లేదన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో వైసీపీ పార్టీ నాయకులే చైర్మన్లు డైరెక్టర్లు అధికారులు అందరు కుమ్మక్కై తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వేసి తిరుమల భక్తులను అవమానపరిచే విధంగా లడ్డూలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో తిరుమల దర్శన టోకెన్ టికెట్లను కూడా అధిక రేట్లు పెంచి భక్తులకు ఇబ్బందులు గురిచేశారని, ఆనాటి టీటీడీ చైర్మన్లు అదేవిధంగా తిరుమల తిరుపతి బస్సు టికెట్ల మీద కూడా అన్యమతస్తుల ఫోటోలు వేసి ముద్రించడం జరిగిందని అంతేకాకుండా తిరుమలలో విచ్చల విడిగా సిగరెట్లు మందు మాంసం అదేవిధంగా తిరుమల పరకామణి విషయంలో కూడా భక్తులు ఇచ్చిన కానుకలను డబ్బులను కోట్లు దొంగిలించి పట్టుబడిన సందర్భాలు కూడా వైసిపి ప్రభుత్వం లోనే జరిగాయని గుర్తు చేశారు. ఇలా చేయరాని పనులు చేసి తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించిన గత వైసిపి ప్రభుత్వం, టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ పార్టీ వారి బండారం అంతా బయటపడి జైలు పాలైన వారు అధికారులు చాలామంది ఉన్నారని తెలిపారు. తిరుమల దేవస్థానం మీద కక్షగట్టి ప్రజలను టిడిపి ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని తప్పుడు ప్రచారాలు చేసి అవమానకరంగా చేయడం మంచి పద్ధతి కాదు అని తిరుమల దేవస్థానం మీద చిల్లర రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బాల సుబ్రహ్మణ్యం, శంకరాపురం చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలంలోని బలపనూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వెలుగోటి రామాంజల్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని కడప ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు అలాగే సింహాద్రి పురానికి చెందిన వైసిపి నాయకుడు మధుసూదన్ రెడ్డి తల్లి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని అలాగే సుంకేసుల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నారాయణరెడ్డి సోదరుడు మహేశ్వర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. వారి కుటుంబాన్ని అలాగే కోరుకుంటపల్లె గ్రామానికి చెందిన జయ కుమార్ రెడ్డి తండ్రి ఓబుల్ రెడ్డి మృతిచెంది విషయం తెలుసుకొని గురువారం మృతి చెందిన ఓబుల్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈయన వెంట వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మండల వైసీపీ నాయకులు రఘునాథ రెడ్డి రాచమల్లు రామకృష్ణారెడ్డి వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి కిషోర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి పటేల్ రెడ్డి శివారెడ్డి గంగాధర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి సిలార్ భాష మంగలి శీను అనిల్ కుమార్ రెడ్డి రామకోటిరెడ్డి సోమశేఖర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి వెంకటరమణారెడ్డి రామిరెడ్డి రమణారెడ్డి కంభం మహేశ్వర్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారకనాథరెడ్డి మహేశ్వర్ రెడ్డి విశ్వనాథరెడ్డి రమణయ్య ప్రవీణ్ కుమార్ రెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే పన్నులు చెల్లించండి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించండి

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని పన్ను బకాయి దారులుసత్వరమే పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. గురువారం మునిసిపల్ రెవిన్యూ సిబ్బందితో కలిసి పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మండి బకాయి దారుల వద్దకు వెళ్లి సత్వరమే పన్నులు చెల్లించాలని వారికి తెలిపారు. - పట్టణ ఆభివృద్ధి చెందాలంటే మీరందరూ సకాలంలో మున్సిపాలిటీకి రావలసిన వివిధ రకాల పనులు చెల్లించిన యెడల బద్వేల్ పట్టణం అత్యంత అభివృద్ధిలోకి బాటలో ముందుంటుంది అన్నారు. టాప్ 100 మొండి బకాయిదారుల జాబితను పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శనగా పెడతామన్నారు. యజమానులు అందుబాటులో లేక పోతే అద్దెదారులకు నోటీసులు సిబ్బంది అందజేస్తారన్నారు. పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుదలకు తోడ్పాటుగా ఉంటుందన్నారు.ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించక పోతేవ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామని అదేవిధంగాతొలుత డిస్ట్రెస్ వారెంట్లు ఉ అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. పన్నుల వసూళ్లకు సిబ్బందితో 23 టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని మున్సిపల్ కమీషనర్ నరసింహరెడ్డి తెలిపారు..

## ఆసుపత్రి అభివృద్ధిపై హెచ్‌డీఎస్ కమిటీ సమావేశం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, సదుపాయాల మెరుగుదలపై చర్చించేందుకు హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ) కమిటీ సమావేశం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి వైద్యాధికారి డా.వినయ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం చైర్మన్ చీర్ల సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు,అవసరమైన మౌలిక సదుపాయాలు,వైద్య పరికరాల కొరత,సిబ్బంది నియామకం, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని కమిటీ సభ్యులు సూచించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల్లో సేవలను మెరుగుపరచాలని,శుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు,వైద్యులు, సిబ్బంది పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను త్వరలో అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.




చెన్నూరులో నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చెన్నూరు ఎస్.ఐ. క్రిష్ణారెడ్డి

# సీమ అభివృద్ధిపై వైసీపీ నేతలకు చిత్తశుద్ధి లేదు

### ఏ పార్టీ అధికారంలో నీటి పాటుదల జరిగింది చర్చకు సిద్ధమా!
### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సవాల్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులకు రాయలసీమ అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, ప్రభుత్వంపై బుమ్మెత్తి పోయడం కావాలనా అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి వైసీపీ నాయకులను సూటిగా ప్రశ్నించారు. ద్వారకా నగర్ లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 సంవత్సరాల టిడిపి చరిత్రలో 24 సంవత్సరాలు నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిలుగా ఉన్నారని, ఏ పార్టీ అధికారంలో నీటి పారుదలకు ఎక్కువ పని జరిగిందా, ఇతర పార్టీల అధికారంలో జరిగిందా, దీనిపై వైసిపి నాయకులు చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. అసెంబ్లీకి వెళ్లరు గాక వెళ్లరు. ఆ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు కడప డిఆర్సి సమావేశానికి వచ్చి, అసెంబ్లీలో చర్చించాల్సిన విషయాన్ని చెప్పమనడం ఏమన్నా న్యాయమా అన్నారు. జిల్లా డిఆర్సి సమావేశంలో నిజంగా జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే, జిల్లా అభివృద్ధిపై మాట్లాడేవారని చెప్పారు. ప్రభుత్వ పనుల్లో తప్పులు దొర్లి ఉంటే అడగండి, సర్దుకునేదానికి మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా శాస్త్రీయ అధ్యయనం లేకుండా, 8 00 అడుగుల నుండి నీటిని తోడే అందుకు రాయలసీమ ఎత్తిపోతల ప్రారంభించి, 9. 900 కోట్లు ఖర్చు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, వైసిపి ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన 20 25 లోనే ఆపాలని చెప్పినప్పటికీ పనులు జరుగుతుంటే, జరిమానా వేసింది, చెల్లించింది నిజం కాదా అని ఆయన వైసీపీ నాయకులను నిలదీశారు. ఏదో ఒక రాజకీయం చేసి ప్రభుత్వంపై బురద జల్లడమే వారి లక్ష్యం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షమం వైపు ప్రభుత్వం పాలన సాగిస్తుందని, ప్రజలు వైసీపీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితుల్లో ఏమాత్రం లేరన్నారు.

## చిరుధాన్యాలతో ఆధారిత ఉత్పల తయారీపై శిక్షణ

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఏపీ కార్ల ఆవరణంలో ఉన్న అగ్రికల్చర్ అరటి పరిశోధన కేంద్రంలో రెండు రోజులుగా శాస్త్రవేత్తలు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు శివరామకృష్ణ ప్రధాన శాస్త్రవేత్త అరటి పరిశోధన స్థానం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాలలో శాస్త్రవేత్త శ్రీకాంతి వారు పాల్గొని రైతులకు గృహాల లోని మహిళలకు చిరుధాన్యాలతో వివిధ విలువ ఆధారిత ఉత్పత్తు తయారీ పైన పోషక విలువలు గురించి వివరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా రైతుల కూడా చిరుధాన్యాలతో తయారు చేస్తారో అవగాహన కలిగి ఉండాలన్నారు కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధిలైట్లు

### పట్టించుకోని అధికారులు



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ గుడి బ్యాక్ సైడ్ వీధి సుంకులమ్మ గుడి నారాయణ కాలేజీ రోడ్డులో వీధిలైట్లు ఉన్న వాటి వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6:00 అయిందంటే వీధి అంతా అంధకారంలో ఉంటుందని వారు వాపోతున్నారు. రాత్రి సమయాలలో విషపురుగులు రోడ్లపై వస్తున్నాయని చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డులో తిరుగుతా ఉంటారని వారు ఆందోళన చెందుతున్నారు. అలాగే బ్రాహ్మణపల్లి రోడ్డుకు వాటర్ ప్లాంట్ చౌడమ్మ వెనుక బజారులో కూడా వీధిలైట్లు వెలగడం లేదు సంబంధిత మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు ప్రవర్తిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వీధిలో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

## అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచండి : డిఎస్పి, ఎస్ మహేంద్ర..



పెద్దతిప్ప సముద్రం. మేజర్ న్యూస్ : మండల కేంద్రం పిటీయం పోలీస్ స్టేషన్ ను గురువారం మదనపల్లి డి.ఎస్.పి ఎస్ మహేంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ క్రైమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పిటియలో మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచాలని పాత నేరస్తుల పట్ల వారి కదలికలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ వాతావరణం లో మండలంలోని వివిధ గ్రామాలలో కోడి పందాలు.జూదాలు, అవాంఛనీయ సంఘటనపై గట్టి చర్యలు చేపట్టి వాటిని అరికట్టాలని ఆయన తెలిపారు. డీఎస్పీ ఎస్ మహేంద్ర తో పాటు స్థానిక ఎస్సై పరమేష్ నాయక్. పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి ఎస్ మహేంద్ర మండలంలోని బెట్ట కొండ.టి.సదుం రంగసముద్రం గ్రామ పంచాయతీలతో పాటు వివిధ గ్రామాల్లో ఆకుతాయిలు పేకాట రాయుళ్లు అలాగే అవాంఛనీయ సంఘటనలపై దృష్టిలో ఉంచుకొని పర్యటించి పరిశీలించారు.

## డిజిటల్ సరిహద్దులను కాపాడటం ప్రతి సైబర్ సెక్యూరిటీ నిపుణుడి బాధ్యత

- మిట్స్ యూనివర్సిటీలో సెక్యూరిటీ ఆధారిత ఇంటర్నల్ హ్యాకథన్ - 2026



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో గురువారం సైబర్ సెక్యూరిటీ ఆధారిత ఇంటర్నల్ హ్యాకథన్ - 2026 కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా మరియు విభాగాధిపతి డాక్టర్ ఎస్.వి.ఎస్ గంగా దేవిలు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ పరిధిలోని డేటా,నెట్‌వర్క్‌లు,కంప్యూటర్ సిస్టమ్‌లు మరియు ఆన్‌లైన్ సమాచారాన్ని హ్యాకింగ్,సైబర్ దాడులు,మాల్వేర్ వంటి ప్రమాదాల నుంచి భద్రపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో డిజిటల్ సరిహద్దులను కాపాడటం ప్రతి సైబర్ సెక్యూరిటీ నిపుణుడి బాధ్యతగా మారిందన్నారు.విద్యార్థుల్లో నూతన ఆలోచనలు,టీమ్ వర్క్ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా రూపొందించబడింది అని అన్నారు.నిజజీవితంలో మనం ఎదుర్కొనే కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు వేదికను అందించడానికి మరియు తద్వారా నూతన ఆవిష్కరణల సంస్కృతిని మరియు సమస్య పరిష్కార ఆలోచనను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్,న్యూఢిల్లీ వారు ప్రతి సంవత్సరము దేశం వ్యాప్తంగా పోటీలను నిర్వహిస్తుందన్నారు.ముందుగా యూనివర్సిటీలో ఇంటర్నల్ హ్యాకథన్ కార్యక్రమాన్ని నిర్వహించి,అందులో ప్రతిభ కనపరిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశాలు పొందవచ్చని అన్నారు.ఈ పోటీలో క్రిప్టోగ్రఫీ,వెబ్ సెక్యూరిటీ,ఫోరెన్సిక్స్,రివర్స్ ఇంజినీరింగ్ వంటి సైబర్ సెక్యూరిటీ అంశాలపై ఆధారిత ఛాలెంజ్‌లను పరిష్కరించి దాగి ఉన్న రహస్య కోడ్లను గుర్తించాల్సి ఉంటుందన్నారు.మొత్తం 8 గంటల పాటు సాగే ఈ హ్యాకథన్‌లో పాల్గొనేవారు పరిమిత సమయంలో పరస్పరం సహకరించుకుంటూ సృజనాత్మక సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్నారు.హ్యాకథన్‌ను మూడు దశలుగా నిర్వహిస్తూ,మొదటి దశలో ప్రాథమిక మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు,రెండవ స్థాయిలో ప్రాథమిక ఛాలెంజ్‌లు,మూడవ స్థాయిలో ఇంటర్మీడియట్ స్థాయి భద్రతా సమస్యలను పరిష్కరించి దాగి ఉన్న రహస్య కోడ్ (ఫ్లాగ్)ను గుర్తించాలన్నారు.ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను మరియు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ ఎం.లక్ష్మిప్రీతి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన సహకార సంఘ ఉద్యగస్తుల రిలే దీక్షలు




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని సహకార ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు గురువారం రాయచోటి పట్టణంలోని డిసిసి బ్యాంక్ ఎదుట నాల్గవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ మా ప్రధాన డిమాండ్ 2019 వ సంవత్సరం చంద్ర బాబు నాయుడు ఇచ్చిన జీవో 36 ను వెంటనే అమలు పరచాలి అని గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలను కమిషనర్ పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసు తో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుపడుతున్నా రని ఆరోపించారు. 2019 తరవాత జాయిన్ అయిన సహకార సంఘాల పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల పెంచాలని, సహకార సంఘాల ఉద్యోగస్తులకు డిఎల్ఎస్ఎఫ్ ఫండ్ ఏర్పాటు చేసి దాని ద్వారా జీతాలు చెల్లించాల న్నారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనుకాడ బోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా వ్యవసాయం వర్కర్స్ జిల్లా నాయకులు సుధీర్ వెంకటరమణ ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు అన్నమయ్య జిల్లా సహకార సంఘం అధ్యక్షుడు సుబ్బా రెడ్డి,రాష్ట్ర నాయకుడు సాబ్జాన్,జాఫర్,రెడ్డెప్పరెడ్డి,సహకార సంఘాల సీఈఓ లు, లక్ష్మనారాయణ, ఖాదర్ వల్లి,వీరభద్ర,భూపాల్ రెడ్డి గాలివీడు శ్రీను, ,హరి నాథ్, రవి కుమార్ రెడ్డి నరేష్ చంద్ర శేఖర్, మురగన్ రాజు,లక్షమయ్య, శివకుమార్, శివ, రాఘవేంద్ర రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి బాటలు వేద్దాం - ఎంపీడీవో అబ్దుల్ షకూర్ పిలుపు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధి బాటలు వేద్దామని ఎంపీడీవో అబ్దుల్ షకూర్ పేర్కొన్నారు.గురువారం ఎంపిడిఓ అబ్దుల్ షకూర్ ఆధ్వర్యంలో జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.ఎంపీపీ రాధా ప్రదీప్ రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగంతో ప్రారంభించారు.ఎంపీడీవో అబ్దుల్ షకూర్ వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,జడ్పిటిసి,రామచంద్ర యాదవ్,సింగల్ విండో చైర్మన్ దేరంగుల నారాయణస్వామి ను సభా వేదికపై ఆహ్వానించారు.రెవెన్యూ ఆర్.ఐ వీరాంజనేయులు మాట్లాడుతూ రైతులకు రీ సర్వేలో భాగంగా గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టా పాస్ బుక్కులు రద్దుచేసి వాటి స్థానంలో రాజముద్రలతో ముద్రించిన పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ 22ఏ 2023లో ఫ్రీ హెూల్డ్ భూములకు వన్ బి ఇస్తారా ఇవ్వరా ఆ భూములకు సంబంధించి హెూల్డ్ లో ఉన్న వన్.బి లు వదులుతారా వదలరా అని ఆర్.ఐ వీరాంజనేయులు వివరణ కోరగా ఆర్.ఐ మాట్లాడుతూ ప్రొసీడింగ్స్ లో ఉన్నాయని తెలిపారు.అవి ఏ విధంగా ఉన్నాయని సర్పంచ్ అడగ్గా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చాక తెలుపుతామని చెప్పాడు.వైస్ ఎంపీపీ ఖాదర్ వలి మాట్లాడుతూ తుమ్మలగుట్ట ఇంచార్జ్ వీఆర్వో వరదరాజులు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధి అయిన వైస్ ఎంపీపీ గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలు కూడా తెలుపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని తన ఇంటి దగ్గర జరిగే ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా తెలుపలేదన్నారు.అలాగే అగ్రికల్చర్ సంబంధించి యూరియా కొరత లేదని ప్రభుత్వం చెప్తున్నా చాలావరకు కోరుతూ ఉందని మా గ్రామానికి వచ్చి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని,రైతులని అగ్రికల్చర్ వారి యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు.ఎంపీడీవో అబ్దుల్ షకూర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి వచ్చినప్పుడు ప్రతి శాఖకు చెందిన వాళ్లు మూడు రోజులు ముందే నివేదిక సమర్పించాలని కోరారు.అలాగే ఈ సమావేశానికి హాజరుకాని సిబ్బందికి శాఖాపరమైన చట్టపరమైన నోటీసులు ఇస్తామని ఎంపీడీవో తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వరచారి,హౌసింగ్ ఏఈ లావణ్య,విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెంట్ రాజు,ఎంపీటీసీలు సుబ్బయ్య నాయుడు,రామ సుబ్బారెడ్డి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల సాగులో మెలుకువలు



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలలో ఐసిఎఆర్ ఐ ఐ ఎం ఆర్ వారి సహకారంతో ఎస్ సి ఉప ప్రణాళికలో భాగంగా గురువారం కళాశాలలో చిరుధాన్యాల సాగులో మెలకువలపై రైతులకు అవగాహన, వనరుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షత వహించిన అసోసియేట్ డీన్ డా పి టి శ్రీనివాస్ చిరుధాన్యాల ప్రాముఖ్యత ను గూర్చి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో భాగమైన ప్రధాన పరిశోధకురాలు డా లలిత కదిరి చిరుధాన్యాల సాగులో మెలకువలపై, ప్రధాన పరిశోధకుడు డా కె. వెంకట సతీష్ చిరుధాన్యాల విలువ జోడింపు మీద, సహ ప్రధాన పరిశోధకుడు డా కె ఈరేష్ కుమార్ చిరుధాన్యాల యాంత్రీకరణను గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు, చిట్వేల్, వై.కోట, ఓబులవారి పల్లె మండలాల నుండి రైతులు వచ్చి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తనాలు, బ్యాటరీ స్ప్రేయర్లు, ఎరువులు, చిరుధాన్యాలపై పుస్తకాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోషియేట్ డీన్ డా పి టి శ్రీనివాస్ , ప్రధాన పరిశోధకులు డా లలిత కదిరి , డా. కె. వెంకట సతీష్ సహ ప్రధాన పరిశోధకులు డా కె ఈరేష్ కుమార్, డా సయ్యద్ సదురున్నిసా, డా వై దీప్తి కిరణ్ , పి శాంతా కుమార్ , బోధన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మురికి కాలువలపై మూతలు పడ్డాయి

### ప్రజలకు విశేష సేవలు అందించడమే మా బాధ్యత
### ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి



చిట్వేలి మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సత్యమ్మ తల్లి, దేవాలయం వెనుక దుర్గన్నం విరజల్లుతూ మురికి కాలవపై మూతలు లేకపోవడంతో చెత్త పేరుకుపోయి ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం పంచాయతీ కార్యాలయానికి చేరుకోగానే చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, గురువారం, మురికి కాలవను చెత్తను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మురికి కాలువ పై బండలను వేసి దుర్గంధం దోమల బెడద నుండి ప్రజలకు విముక్తి కల్పించారు. ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి,కి తెలిపిన వెంటనే స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు వెళుతుంటే అందుకు ప్రజల సహకారమే కారణమన్నారు. గ్రామపంచాయతీని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని అందుకు ప్రజల సహకారాన్ని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పరమేశ్వర రావు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త, ప్రొద్దుటూరు కు చెందిన హనుమంతు కారి పరమేశ్వర రావు ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ కార్యకర్తలను గుర్తించి, పదవి కేటాయించినందుకు పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగుల గోపి శ్రీనివాస్ కి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ కి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట రాముడుకి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రదీప్ రెడ్డికి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావుకి, మిత్రులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం(రుఖ్యా )ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదుకూరు, బాలికలు ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల మైదుకూరులో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య మాట్లాడుతూ నిష్ణాతులతో మెటీరియల్ రూపొందించడం జరిగిందని,గత సంవత్సరం కూడా ఈ మెటీరియల్ విద్యార్థులకు బాగా ఉపయోగ పడిందని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి స్కోర్ చేయటానికి ఉపయోగపడుతుందని, బాగా చదివి మంచి మార్కులు తీసుకొనిరావాలని, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ఎండీ ఇలియాస్ అహమ్మద్, ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్, మండల ఆర్థిక కార్యదర్శి విజయనసింహారాజు నాయకులు కోలకాని ఆనందరావు, మధుసూదన రాజు ,తుపాకుల సుబ్బరాయుడు, రాజేంద్రప్రసాద్, రవీంద్రారెడ్డి ,స్వర్ణలత, మాధవిలత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భాకరాపేటలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పోలి సుబ్బారెడ్డి




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఎన్టీఆర్ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించిన రాజంపేట తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పోలి సుబ్బారెడ్డి ఈ సందర్భంగా పోలి సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని మంచి ఆక్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని వారన్నారు అనంతరం రిబ్బన్ కట్ చేసి మ్యాచ్ను ప్రారంభించారు యువతతో కలిసి బ్యాటుతో బంతిని కొట్టడం జరిగింది సిద్ధవటం తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆసక్తి పెంచుకునే ప్రతి క్రీడను ఆస్వాదించాలని శరీర దృఢత్వం పెంచుకోవాలని ఆయన తెలిపారు,టోర్నమెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కు ఈ మ్యాచ్ లకు సహకరించిన ప్రైజ్ మనీ దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని వారు తెలిపారు మొదటి బహుమతి దాత తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త పోలి సుబ్బారెడ్డి మొదటి బహుమతి 1,00,116, రూపాయలు రెండో బహుమతి దాత పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట సర్పంచ్ గుర్రా చిన్నక్క కుమారులు తుర్ర ప్రతాప్ నాయుడు రెండవ బహుమతి 50,116, రూపాయలు మూడవ బహుమతి దాత శ్రీ లక్ష్మ ప్రసన్న మెడికల్ స్టోర్ , డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, 15,116, రూపాయల వారి సహకారంతో మ్యాచులు ప్రారంభమయ్యాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, టోర్నమెంట్ కమిటీ సభ్యులు క్రీడాకారులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి



**వేముల మేజర్ న్యూస్ :** 2026వ నూతన సంవత్సరం క్యాలెండర్ ను కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం వేముల మండల కేంద్రంలో ఆవిష్కరించారు. వేముల సూర్య పత్రిక రిపోర్టర్ చల్లా సునీల్ కుమార్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణను కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణారెడ్డి,వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రామిరెడ్డి,చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సూర్య నేటి దినపత్రిక పోటీ ప్రపంచంలో తక్కువ కాలంలోని పేరు ప్రఖ్యాతలు సాధించిన గొప్ప పత్రిక సూర్య పత్రిక అని అన్నారు. సూర్యా పత్రిక రాబోయే కాలంలో కూడా అంచలంచలుగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు .ప్రజలకు ప్రభుత్వాలకు వారిదిగా నిలిచే పత్రికలను రాజకీయ నాయకులు ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటారన్నారు.ప్రజల పక్షన సూర్య పత్రిక నిలబడుతుంది అని ప్రజల గొంతుకై గళమెత్తె పత్రిక సూర్య అని అన్నారు.సూర్యుడు వెలుగు వలె సూర్య పత్రిక ప్రజలకు వెలుగు అందిస్తుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో ముస్కిన్ వల్లి, మున్నీరు, సోహైల్,నారాయణ స్వామి,వెంకట రామిరెడ్డి,పోరెడ్డి సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి,గంగిరెడ్డి నాయకులు ప్రజా ప్రతినిధులు సూర్య పత్రిక పాఠకులు ఉన్నారు.

## మీసం తిప్పి చెబుతున్నా.. ఖబర్దార్ జాగ్రత్తగా మాట్లాడండి

### టిడిపి వారు ఎన్ని ప్రలోభాలు పెట్టిన వైయస్ జగన్, అవినాష్ రెడ్డి వెంటే ఉంటాం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల కుటిల రాజకీయాలు,కుతంత్ర రాజకీయాలు మా ఇంటి వంట లేవని,టిడిపి నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన వైయస్ జగన్, అవినాష్ రెడ్డి వెంటే ఉంటాం అనిమున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్పలు అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ టిడిపి నాయకులను తాము వ్యక్తిగత విమర్శలు చేశామని తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడారని తాము మాట్లాడిన వీడియోలు చూడాలని, తాము అభివృద్ధిపై తప్ప వ్యక్తిగతంగా మాట్లాడలేదని, తాము అభివృద్ధిపై మాట్లాడితే మీరు వ్యక్తిగతంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వ్యక్తిగత విమర్శలు చేయడం టిడిపి నాయకులు మానుకోవాలి అన్నారు. టిడిపి నాయకులు కొన్ని వర్గాల వారిని టార్గెట్ చేసి మాట్లాడడం పద్ధతి కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అంటే మీకు ఎందుకంత చులకన అన్నారు. తెలుగుదేశం నాయకులు వైకాపా నాయకులు మీద కేసులు నమోదు చేశారని ఆ కేసులో 13 మంది బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలను నాయకులే ఉన్నారన్నారు. మరో కేసులో బీసీలు ఎస్సీలు ఎస్టీలు ఉన్నారన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం నాయకులు బీసీ ఎస్టీ, ఎస్సీ నాయకులను టార్గెట్ చేశారని వారు ఆరోపించారు. టిడిపి నాయకులు ఒకరు నన్ను కులం పేరు పెట్టి గతంలో దూషించడం జరిగిందన్నారు. నేను నీతి నిజాయితీగా బ్రతుకుతున్నానని ఇంతవరకు ఎక్కడ గాని ఒక్క రూపాయి కూడా తగలలేదన్నారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించుకున్నది అందరికీ తెలుసు అన్నారు. నేను ఎక్కడైనా గానీ ఒక సెంటు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. నాపైన దాడి జరిగినట్టు ఒక వ్యక్తి అన్నారని, నా పైన దాడి జరిగినట్లు నువ్వు ఒక అబ్బకు పుట్టింటే ఆ వ్యక్తితో నిరూపించాలన్నారు. ఇదే టిడిపి నాయకుడు పుష్ప నాథ్ రెడ్డి మా బంధువుల దగ్గర మీకు కోటి రూపాయలు ఇప్పిస్తాం టిడిపి పార్టీలకు రమ్మని బలవంతం చేయడం జరిగిందన్నారు. కానీ నేను వైకాపా పార్టీని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిని, వదిలిపెట్టి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. కుట్ర రాజకీయాలు, కుతంత్ర రాజకీయాలు మా ఇంట వంట లేవన్నారు. నేను నీతి,నిజాయితీగా పనిచేస్తానని అలాగే ఉంటాను అన్నారు. మీరు డీఅంటే మేము కూడా ఢీ అనేదానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మా విషయాలు కడుగుతామంటే మీ విషయాలు డెటాల్ వేసి కడిగే దానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. లేనిపోని విమర్శలు మానేసి అభివృద్ధిపై దృష్టి సారించే విధంగా మీ నాయకులకు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు.

### తెలుగుదేశం నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి

తెలుగుదేశం నాయకులు తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మాజీ చైర్మన్ చిన్నప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నీలి చిత్రాల క్యాసెట్లు అమ్ముతున్నారని, తనపై కేసు పెట్టినట్లు గాని, తాను జైలుకు పోయినట్లు గాని,తనపై కేసు ఉన్నట్లు గాని ,నిరూపిస్తే పూల అంగళ్ల సర్కిల్ లో తెలుగుదేశం నాయకులకు క్షమాపణలు చెప్పి వైయస్సార్ పార్టీకి రాజీనామా చేస్తానని ఆయన అన్నారు. కేసులు ఏమైనా ఉన్నట్టు నిరూపిస్తే పూలంగల వద్దకు వచ్చి మీకు క్షమాపణలు చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తా అన్నారు. మీరు నిరూపించ లేకపోతే పార్టీకి రాజీనామా చేసి నాకు క్షమాపణ చెప్పాలన్నారు. నగిరిగుట్టలో గతంలో వాటర్ ప్లాంట్ దగ్గర ఘర్షణ చేయించాను అన్న మాట అవాస్తవమన్నారు. నాకు ఎటువంటి సంబంధం లేదు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో గుట్ట మీద వాటర్ ప్లాంట్ వద్ద నూరు 150 మంది జనాలతో రంగులు వేస్తున్నారు అన్న విషయం నా దృష్టికి రావడంతో తాను అక్కడికి వెళ్లి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగకుండా ఆపడం జరిగిందని, ఘర్షణ ఆపడం తప్ప అని ఆయన ప్రశ్నించారు. లేనిపోని ఆ బండాలు వేయడం టిడిపి నాయకులు మానుకోవాలన్నారు. రాజికియ పబ్బం గడిపేందుకు తమపై ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తి లేదని దేనికైనా సిద్ధమే అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కనక తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు ధరించండి సురక్షతంగా ప్రయాణం చేయండి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వానదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి సురక్షతంగా ప్రయాణం చేయాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని ముద్దునూరు రోడ్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాల్లో వేగంగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు వాహనాల్లో వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చెప్పే సలహాలు సూచనలు కూడా విద్యార్థులు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అతివేగం కూడా చాలా ప్రమాదకరమన్నారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లిని కలిసిన శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కనుబిల్లి,జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డీ.ఆర్.ఓ మధుసూదన్ రావు,డీఎస్పీ మహేంద్ర వంటి సమర్థవంతమైన అధికారుల సారథ్యంలో జిల్లా అభివృద్ధిపథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మదనపల్లిలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొరస్వామి నాయుడు,మహబూబ్ ఖాన్,జెసి రెడ్డెప్ప,బండి అమరా,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పాస్ బుక్కులు రైతులకు పంపిణీ



**పెద్దతిప్ప సముద్రం. మేజర్ న్యూస్:** పెద్దతిప్ప సముద్రం మండలం జగడం వారి పల్లి. బొంతల వారి పల్లి గ్రామాల్లో గురువారం నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా పిటిఎం తహసిల్దార్ శ్రీరాముల నాయక్ మాట్లాడుతూ గత రి సర్వేలో జరిగిన పొరపాట్లను రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాస్ బుక్కులు ఎలాంటి సమస్యలు లేకుండా రూపొందించినట్లు తెలిపారు. అనంతరం తహసిల్దార్ పులి కల్లు సర్పంచ్ పూల గిరీష్. ఎంపీటీసీ ఉత్తన్న లు కలిసి రైతులకు పాసుబుక్కుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేష. వీఆర్ఏలు.రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన టిడిపి నాయకులు



**పెద్దతిప్ప సముద్రం. మేజర్‌న్యూస్:** పెద్ద తిప్ప సముద్రం మండలంలోని టిడిపి నాయకులు గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ తంబళ్లపల్లి పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి ని శ్రీకాళహస్తిలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రెడ్డి వారి గురవారెడ్డిని పూలమాలలు వేసి దుశ్యాలువులతో ఘనంగా సత్కరించి ఆయనకు ఫ్రూట్స్ ను అందజేసి శుభాకాంక్షలను తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి.పిటీఎం మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ రెడ్డి. భయ్యా రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా మండలపూజ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,బసినికొండ పంచాయతీ,నిమ్మనపల్లి రోడ్డు నందు నిర్మించిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం మండల పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రముఖ పురోహితుల రామ్మూర్తి స్వామి ఆనంద శర్మ,కిరణ్ కుమార్ శర్మ,మోహన్ శర్మలు సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి.స్వామివారిని ప్రత్యేకంగా ఫలపుష్పాదలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసినికొండ వాసులు ఎంతో బ్రహ్మాండంగా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారని 45 రోజులపాటు (మండల కాలం) ఎంతో భక్తి,నిష్టతో ప్రతిరోజు స్వామి వారికి అభిషేకాలు పూజలు నిర్వహించారని ప్రశంసించారు.అదేవిధంగా స్వామి వారిని ప్రతిష్ట వెంటనే కొంతమంది పురుషులు శివమాల ధరించి భక్తిపారవశ్యంతో మునిగి తేలారన్నారు.మండల పూజలో భాగంగా స్వామి వారికి రుద్రాభిషేకం,పంచామృతాభిషేకం,గణపతి హోమం,రుద్ర హోమాలు నిర్వహించడం జరిగిందన్నారు.అదేవిధంగా పూర్ణాహుతితో కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరిగిందన్నారు.శివమాలలో మండలం పూర్తిచేసుకున్న శివభక్తులు శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వెళ్లడం మరో విశేషమన్నారు.మండల పూజకు భక్తులు పెద్దఎత్తున తరలిరాగా వారికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.అదేవిధంగా తిరుమల గ్రానైట్స్ అధినేత,బిజెపి నాయకులు వరదా రెడ్డి నారద రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

# హెల్మెట్ పెట్టు పెట్రోల్ పట్టు

### రైతుల పక్షన పోలీసులు నిలబడాలి
### ట్రాఫిక్ నిబంధనలు ప్రజలు తప్పనిసరి పాటించాలి
### తిరుపతి జిల్లా రేణిగుంట డి.ఎస్.పి, వై, శ్రీనివాస రావు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** హెల్మెట్ ధరించడం ద్వారా కుటుంబంలో ఆనందం నింపవచ్చు నూటికి 90 శాతం హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన కుటుంబాలు వారి బాధ వర్ణనాతీతమని ప్రతి ఒక్కరు. హెల్మెట్ ధరించాలని రైతుల పక్షన పోలీసులు నిలబడి రైతు పొలాలలో పెట్టిన విద్యుత్ ట్రాన్స్ఫారాలు దొంగతనాలకు గురికాకుండా ప్రత్యేక చొరవ చూపుతామని తిరుపతి జిల్లా రేణిగుంట డి.ఎస్.పి వై శ్రీనివాసరావు, వెల్లడించారు. గురువారం, ఆయన చిట్వేలి పోలీస్టేషన్లో తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసులు వాటి పురోగతులు వంటి వాటిపై సీఐ శ్రీనివాసులు, ఎస్సై వినోద్ కుమార్, వారి ద్వారా అన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి మండల వ్యాప్తంగా ఎక్కువ శాతం రైతు సాగు చేసే విధానం కనబడిందన్నారు. మారుమూల మండలం అయిన పచ్చని పొలాలు కనపడుతున్నాయని పోలీసుల ద్వారా రైతులు ఇబ్బంది పడకుండా వారికి అండగా నిలుస్తామన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు తప్పనిసరి పాటిస్తామన్నారు. ఇప్పటికీ తిరుపతి జిల్లాలో హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ బంకు వద్దకు వెళితే హెల్మెట్ పెట్టుకుని రా పెట్రోల్ పట్టుకొని ఆ బంకు యజమానులు చెప్పే పరిస్థితి ఉందన్నారు. అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదాలు గురైనప్పుడు ఆ కుటుంబం ఎంతగానో బాధపడాల్సి వస్తుందని ఆయన గుర్తు చేశారు. మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వరాదని ఆ పిల్లల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధన పాటించాలన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలోనూ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా శక్తి యాప్, బాల్య వివాహాలు మహిళా చట్టాలపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఫ్రెండ్లీ పోలీస్ అన్న నినాదంతో ప్రజలతో మమేకమై పోలీసు వృత్తి ప్రజల రక్షణ కోసమని ఆయన తెలియజేశారు. అనంతరం పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో అధిక లోడు కలప లారీలపై ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. మైనింగ్ వాహనాలపై దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆయన సూచించారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘ ఉంటుందని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాల్సిన బాధ్యత పోలీసు కు ఎంతగానో ఉందని ఆయన వెల్లడించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను స్టేషన్ ఎన్ని సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన స్థితిగతులను పోలీస్ కోటర్స్ వంటి వాటిపై క్షణ్ణంగా ఆరా తీశారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి సైన్స్ ప్రాజెక్ట్‌లో చిట్వేలు విద్యార్థుల ప్రతిభ





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండలంలోని పీ.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ నందు పదవ తరగతి చదువుతున్న గాడి రిహాన్,షేక్ ముజాహిద్ విద్యార్థులు వారి గైడ్ టీచర్ ఎ.శివన్నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చేసిన ప్రాజెక్టు "ఆటోమేటిక్ సన్ సెట్ ప్యాడ్ ఫర్ నర్సరీ సప్లింగ్సు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు నీతి ఆయోగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ మేరతాన్ లో మొదటి 500 ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. తదుపరి దశలో ఈ ప్రాజెక్టు స్టూడెంట్ ఇన్నోవేటర్ ప్రోగ్రాం లో స్థానం సంపాదించుకుంది.దీనిలో భాగంగా ఈ ప్రాజెక్టు డెవలప్మెంట్ కోసం అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ గూడూరు ఆదిశంకరాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ కి అనుసంధానం చేయబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,మా పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ కు సంబంధించిన ప్రాజెక్టులలో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా మొదటి 500 ప్రాజెక్టులలో స్థానం సంపాదించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు అయినటువంటి ఏ.శివన్నారాయణ గౌడ్ మాట్లాడుతూ,టిష్యూ కల్చర్ అరటి, పప్పాయ మరియు పూల మొక్కలను వేసవి తాపం నుంచి కాపాడటానికి రైతులు తమ పొలంలో ఈత మరియు తాటి మట్టలను కప్పి ఉంచుతారని.దీనిని గమనించిన మా విద్యార్థులు ఈ "ఆటోమేటిక్ సన్ సెట్ ప్యాడ్ ఫర్ నర్సరీ సప్లింగ్సు అనే పరికరాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.జాతీయస్థాయిలో స్థానం సంపాదించిన గాడి రిహాన్ , షేక్ ముజాహిద్ మరియు గై టీచర్ ఏ శివన్నారాయణ గౌడ్ లను జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు కాజా మొయిద్దీన్,ఈశ్వరయ్య, సైన్స్ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ కమిటీ, సభ్యులు ,విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, అభినందించడం జరిగింది.

# బాలికలు మహిళల భద్రతపై అవగాహన : చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో బాలికలు మహిళలు అనేక రకాల సమస్యలు నేరాలు మరియు వేధింపులను ఎదుర్కొంటున్నారు. పూర్తి అవగాహన విద్యార్థి దశ నుండి బాలికలకు అవగాహన కల్పించడం వారు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించే పరిస్థితి రావాలని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, పేర్కొన్నారు. గురువారం, మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలోని బాలికలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ సైబర్ నేరాలు లైంగిక వేధింపులు వంటి ఘటనలు వారి శారీరక మానసిక భద్రతకు పెద్ద ముప్పుగా మారాయి అన్నారు. వీటిపై తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలను పాటిస్తూ బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు మరియు బాలికలకు భద్రత కల్పించడం ప్రభుత్వంతో పాటు పోలీస్ శాఖ యొక్క ముఖ్యమైన బాధ్యతగా తీసుకున్నామన్నారు. ఎమర్జెన్సీ మరియు ఆన్లైన్ సైబర్ నేరాల ఇతర అంశాల పైన పోలీసుల ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాగింగ్ అనేది ముఖ్యంగా పాఠశాలల్లో కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను భయపెట్టడం అవమానించడం శారీరకంగా లేదా మానసికంగా వేధించడం వంటి చర్యలను సూచిస్తుంది రాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో బాలికలను మహిళలను మాటలతో చూపులతో శారీరకంగా వేధించడం మహిళల గౌరవాన్ని హరించే తీవ్రమైన నేరమని ఆయన వివరించారు. మన రాష్ట్రంలో మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ అత్యంత ఉపయోగకరమైన యాప్ అని ప్రతి ఒక్కరు పిల్లల తల్లిదండ్రులకు సెల్ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసుకునేలా సూచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళల భద్రతపై పోలీస్ శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాలు సమాజంలో భద్రత భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ధైర్యంగా ఫిర్యాదు చేసే మనస్తత్వం ఏర్పడితేనే నేరాలను తగ్గించవచ్చని మహిళలు మరియు బాలికలు భయంలేని జీవితం గడపడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంగయ్య, పోలీస్ రాధిక, సచివాలయ మహిళా పోలీసులు. కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసి, సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ కార్యాలయం రూటే సపరేటు

## పైసలిస్తే రాచ మర్యాదలు సామాన్యులకు ఛీదరింపులు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల తహసీల్దార్ కార్యాలయం రూటే సపరేటు అన్నట్టుగా ఉంది పరిస్థితి అందులో పని చేసే అధికారులు తీరు మాత్రం పైసలిస్తే రాచ మర్యాదలు సామాన్యులకు ఛీదరిం పులు అనే కోవలో ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. తహసీల్దార్ కార్యాల యానికి సమస్యలను అధికారులకు విన్న వించుకుని పరిష్కారం చేసుకునేందుకు ప్రజలు వస్తుంటారు కానీ ఇక్కడ కార్యాలయంలో పనిచేసే అధికారుల తీరుతో మాత్రం ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు గురువారం తహసీల్దారు కార్యాలయంలో ఉన్న విఆర్ఓ సుబ్బన్న దగ్గరకు ఓ మహిళ భూమి పాస్ బుక్ ఎల్పీ నెంబర్ చూసి చెప్పండి సార్ అని ప్రాధేయపడితే విఆర్ఓ సుబ్బన్న మాత్రం ఇప్పుడు చూడలేను పో, కాదు పో దీనిలో 1200 నెంబర్లు ఉన్నాయి నేను వెతకలేనంటూ సమాధానమి చ్చారు దీంతో ఆమె నివ్వెరపోయి నోట వెంట మాట రాలేదు కార్యాలయానికి వచ్చిన మహిళలకు, సామాన్య ప్రజలకు కనీసం అధికారులు మర్యాదగా కూడా మాట్లాడట్లేదని ప్రజలు వాపోతున్నారు ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌లు ప్రభుత్వ కార్యాల యాలకు వచ్చే ప్రజల సమస్యలను విని సకాలంలో పరిష్కారమయ్యే దిశగా పనిచేయాలని సూచిస్తుంటే దానికి భిన్నంగా అట్లూరు తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతోందని మండల ప్రజలు వాపోతున్నారు విఆర్ఓ సుబ్బన్న తీరుపై ముత్తుకూరు, వేమలూరు గ్రామ ప్రజలు ఆయన వ్యవహరించే తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు తహసీల్దార్ దృష్టికి ఆయన వ్యవహారంపై ఫిర్యాదులు కూడా వెళ్లాయి అయినా కూడా నాకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు ఉన్నతాధికారులు స్పందించి ఎందుకు ఆయన పై చర్యలు తీసుకోవట్లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు పైసలు ఉన్నోడికే న్యాయమా సామాన్యునికి లేదా అట్లూరు తహసీల్దారు కార్యాలయంలో అధికారులు వ్యవహరించే తీరుపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రమాదకరంగా ఫ్యూస్ బాక్స్

## ఆందోళనలో స్థానిక ప్రజలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మైనార్టీ కాలనీలో ఉన్న పాత బజార్ ప్రాంతంలో వీధి దీపాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరా ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా మారింది. ఫ్యూజ్ బాక్స్ పగిలిపోయి లోపలి వైర్లు బయటికి కనిపించడంతో స్థానిక మైనార్టీ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు కూడా అందే ఎత్తులో ఈ ఫ్యూజ్ బాక్స్ ఉండటంతో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. ఎప్పుడైనా విద్యుత్ షాక్ వంటి ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నా రు. ప్రమాదం జరగక ముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, పాత ఫ్యూజ్ బాక్స్‌ను తొలగించి నూతనంగా భద్రతా ప్రమాణాలతో కూడిన ఫ్యూజ్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మైదుకూరు నియోజకవర్గ పోలీస్ శాఖ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, అర్బన్ సీఐ రమణారెడ్డి, రూరల్ సీఐ శివశంకర్, కాజీపేట సిఐ వంశీధర్, మైదుకూరు అర్బన్ ఎస్ఐ చిరంజీవి, ఎస్ఐ టు చిరంజీవి, బ్రహ్మంగారి మఠం ఎస్సై శివప్రసాద్, చాపాడు ఎస్ఐ పెద్దయ్య, దువ్వూరు ఎస్సై ధనుంజయుడు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 ప్రారంభం

## క్రీడల ప్రోత్సాహానికి ముందుకొచ్చిన యువకులు - యువతకు క్రీడలే భవిష్యత్

## క్రికెట్ మైదానంలో బ్యాట్ పట్టిన - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అచ్చింతరాయపల్లి గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-4 గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది, గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌ను కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, మొదటగా విబరాపురం - తోలగంగానపల్లికి ఎమ్మెల్యే ట్రాస్ తోలగంగానపల్లికి మొదట బ్యాటింగ్ పలకడంతో ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి అచ్చింతరాయపల్లి ఆర్గనైజేషన్ టీం సభ్యులు మామిళ్ళ చెన్నారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వీరనారాయణ రెడ్డి, ధనుంజయ రెడ్డిలు ఆహ్వానం పలికారు, కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువతకు క్రీడలపై ఆసక్తి పెరగాలంటే ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఎంతో అవసరం అని అలాంటి నాయకుడిగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎప్పుడూ యువతకు అండగా నిలుస్తున్నారు, ఆయన ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించగలిగామని తెలిపారు, ప్రధాన బహుమతులకు ఎం.సి.కె.ఆర్ స్పాన్సర్‌గా ముందుకు రావడం యువతను ప్రోత్సహించడమేనని ఇది అభినందనీయమని ఆర్గనైజర్స్ పేర్కొన్నారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించేందుకు వారి సహకారం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు, టోర్నమెంట్ మొత్తంలో ఎంపైర్ దే తుది నిర్ణయమన్నారు, టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి స్వయంగా బ్యాట్ పట్టి యువకులతో కలిసి క్రికెట్ ఆడటం అందరి ప్రశంసలు అందుకుంది, యువకులు ఉత్సాహంగా బౌలింగ్ వేయగా, ఎమ్మెల్యే క్రీడా స్ఫూర్తితో బ్యాటింగ్ చేసి యువతతో సరదాగా గడిపారు, ఆయనతో పాటు టీడీపీ యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి కూడా బ్యాటింగ్ చేయడంతో మైదానంలో ఉత్సాహం రెట్టింపైంది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువత జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయి అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు, గెలుపు - ఓటములను సహజంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు, వల్లూరు మండలంలో యువత కోసం మరిన్ని క్రీడా మైదానాలు, టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనలు అన్నారు, గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలంటే ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై శివ నాగిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జయ సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చిట్టిబాబు, సురేష్, అబ్దుల్ రసూల్, గౌస్ బాషా, పెంచల్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, క్రీడాకారులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..





# సచివాలయ సిబ్బందికి శిక్షణ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కడప పురపాలక సంఘ పరిధిలోని పర్యావరణ కార్యదర్శులకు, సంక్షేమ కార్యదర్శకులకు ,మౌలిక సౌకర్యాల కార్యదర్శులకు, పారిశుధ్య మేస్త్రీలకు, కడప నగరపాలక సంస్థ లోని కౌన్సిల్ హాల్ నందు వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా కె.శీనివాసు, రమాదేవి శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను ఎల్లవేళలా మెరుగుపరుచుకోవాలన్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ నేర్చుకుంటూ వారి వృత్తిలో తమదైన ముద్రను వేసుకోవాలని, అందుకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని శిక్షణ తరగతులువినియోగించుకోవాలన్నారు. అలాగే వివిధ అంశాలపై చర్చా కార్యాక్రమం, ప్రదర్శనా నమూనా లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ను ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛ కడప కొరకు దిశా నిర్దేశం చేశారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల సిబ్బంది నైపుణ్యం పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, కార్పొరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకుడాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగింపు

## ఎంఈఓ రామకృష్ణ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం గురువారం (జనవరి 8) ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పి. దేవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా లింగాల మండలం పెద్దకుడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.ఈ.ఓ రామకృష్ణయ్య, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ జయమ్మలు గత ఏడు రోజులుగా నిర్వహించిన కార్యక్రమాలపై సభలో సంక్షిప్త నివేదికను వివరించారు. ముఖ్య అతిథి సర్పంచ్ పి. దేవి మాటాడుతూ, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలో చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి వారు చూపిన ఆసక్తి, సేవా భావం ప్రశంసనీయం అన్నారు. ప్రత్యేక అతిథి ఎం.ఈ.ఓ రామకృష్ణయ్య మాట్లాడుతూ, ఏ పనినైనా మనస్ఫూర్తిగా చేస్తే అది తప్పకుండా విజయవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ, ముఖ్య అతిథి సర్పంచ్ దేవి, ప్రత్యేక అతిథులు ఎం.ఈ.ఓ రామకృష్ణయ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడీ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్, నాల్గవ సంవత్సరం ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# ముద్దలదొడ్డిలో దేవర ఎద్దు మృతి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి (బాలిరెడ్డిగారిపల్లి) పంచాయతీ ఎగువ ముత్ర వారి పల్లి కు చెందిన ముత్ర కుటుంబాలకు చెందిన దేవర ఎద్దు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. గత పది రోజులుగా ఎద్దు కు కంటి వద్ద గాయమై అస్వస్థతకు గురి అయింది. మెరుగైన చికిత్సలు చేయించిన ఫలితం లేక ఎద్దు మృతి చెందడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. గ్రామ దేవతగా పూజిస్తున్న దేవరఎద్దు మృతితో ముద్దల దొడ్డి పంచాయతీ మూగబోయింది.గురువారం ముత్రవారి దేవర పెద్ద కె. నరసింహారెడ్డి, దేవర ఎద్దు భక్తుడు ఎం. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో హిందూ సంస్కృతి సాంప్రదాయ బద్దంగా దేవర ఇంటి వద్ద ఎద్దు మృతదేహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వందలాదిగా ముత్ర కుటుంబీకులు, మహిళలు, ప్రజలు దేవర ఎద్దు కు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ట్రాక్టర్ లో ఊరేగింపుగా దేవర ఎద్దును ఊరేగించి ఖననం చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణసంచా పేలుళ్లు, డప్పులు, మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో దేవర ఎద్దును అశ్రు నయనాలతో సాగనంపారు. ఈ కార్యక్రమానికి ముద్దలదొడ్డి పంచాయితీ తోపాటు మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై దేవరెద్దు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# సంబారు నరసింహులు కుటుంబాన్ని పరామర్శించిన యల్లటూరు



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామ నాయకులు సాంబారు నరసింహులు అమ్మగారు సాంబారు కామాక్షమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జి ఎల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఊటుకూరు నాయకులైన సంబారు నరసింహులుకు అమ్మ మరియు సాంబారు రాజశేఖర కు నానమ్మ కామాక్షమ్మ గత నెల 25వ తేదీన మృతి చెందడంతో ఆమె దశదినకర్మకు సంబారు నరసింహులు సంబార రాజశేఖర్ కు సన్నిహితుడైన వ ఎల్లటూరు శ్రీనివాసరాజు దశదినకర్మకు హాజరై వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇస్తిమాకు భారీగా తరలివచ్చిన ముస్లిం సోదరులు

## హాజరైన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా



రామసముద్రం,మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గం,రామసముద్రం మండల కేంద్రంలో బుధవారం ప్రారంభమైన ముస్లిం మత ఆధ్యాత్మిక కార్యక్రమం ఇస్తిమా గురువారం ముగిసింది.మండలంలో మొదటిసారి జరిగిన ఈ ఇస్తిమాకు వేల సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.సుమారు ముప్పై ఎకరాల మైదానంలో ఈ కార్యక్రమం జరుగగా రెండు రోజులూ ఈ మైదానం ముస్లిమ్ సోదరులతో కిక్కిరిసిపోయింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ముస్లిం మత గురువు,వక్తలు ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్ కు సంబంధించి సూక్తులు వివరించారు.మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అందరూ నడవాలని,అందరూ సత్ప్రవర్తతో మెలగాలని, దైవ భీతి కలిగి ఉండాలని కోరారు.నిరుపేద ముస్లిం కుటుంబాలకు చెందిన ఏడు జంటలకు ఇస్తిమా మైదానంలో నిరాడంబరంగా వివాహం జరిపారు.మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,వైసిపి కన్వీనర్ నిసార్ అహ్మద్ ఇస్తిమాలో పాల్గొని ప్రార్థనలు చేశారు.స్థానిక ఎస్సై ఉమామహేశ్వర రెడ్డి,స్పెషల్ పోలిస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా, బయో కంట్రోల్ ఏజెంట్స్ జీవన ఎరువుల వాడకంపై శిక్షణ

## వ్యవసాయ సంయుక్త సంచాలకులు బి చంద్ర నాయక్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామం రైతు సేవ కేంద్రం నందు రైతు శిక్షణా కార్యక్రమమును నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి, చంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. వి. చంద్ర నాయక్ , రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విషపూరిత అవశేషాలు లేకుండా నాణ్యమైన పంటను అందించుట, నేల నీరు వాతావరణము ఆరోగ్యవంతమైన పంట ఉంటేనే మానవాళి మనుగడ సాధ్యమని, పంటను ఆశించే చీడపీడలకు అధిక రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా మరియు బయో కంట్రోల్ ఏజెంట్స్ జీవన ఎరువుల వాడకం రసాయన రహిత వ్యవసాయం చేసే రైతుల అనుభవాలను తెలియజేయాలని తెలిపారు. రబీలో సాగు చేసే పంటలైన వరి వేరుశనగ మినుము పంటలలో చేపట్టవలసిన మంచి వ్యవసాయ పద్ధతులను గూర్చి వివరించినారు. భూసార పరీక్షల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, యూరియాను అధికమోతాదులో వాడరాదని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని తెలియజేశారు. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని, తద్వారా సూక్ష్మ పోషకాల లోప లక్షణాలను నివారించవచ్చని తెలియజేశారు. కంచ పంటగా జొన్న మొక్కజొన్న సజ్జ మరియుఆకర్షక పంటగా ఆముదము అలసంద మొక్కలను వేరుశనగలో నాటాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ, నరసింహారెడ్డి మాట్లాడుతూ వేరుశనగ వరి మినుము పంటలలో ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు ను గూర్చి వివరించినారు. జీవన ఎరువులను వాడినట్లయితే పోషక వినియోగము సమర్థవంతంగా జరుగుతుందని పురుగుమందుల అవశేషాలను తొలగించడం ఆహార నాణ్యత భద్రతకు కవచం అవుతుందని తెలిపారు. ఎకరానికి 20 చొప్పున పసుపు తెలుపు నీలిరంగు జిగురు అట్టలను రసం పీల్చే పురుగుల ఉధృతిని తెలుసుకొనుటకు మరియు నివారించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఎకరానికి నాలుగు నుంచి 8 చొప్పున లింగాకర్షణ బుట్టలను అమర్చాలని తెలిపారు. ఈ విధమైన చర్యలను తీసుకున్నప్పుడు పురుగుమందుల వాడకమును తగ్గించవచ్చని తద్వారా తక్కువ ఖర్చుతో అధిక అధిక దిగుబడిని సాధించవచ్చు అని తెలియజేశారు. నూనె గింజ పంటలకు జిప్సం ఎకరానికి 200 కేజీలు చొప్పున పూత దశలో వాడినట్లయితే గింజ పరిమాణము నూనె శాతం పెరుగుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి, ఎం, సరస్వతి గారు మాట్లాడుతూ ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. మట్టి నమూనా లను ఏ విధంగా రైతుల పొలాలలో సేకరించారు వివరించినారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# దినేష్ రెడ్డిని సన్మానించిన తంబళ్లపల్లి టిడిపి నాయకులు



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పోలంరెడ్డి దినేష్ రెడ్డిని నియోజకవర్గానికి చెందిన పెద్దమద్యం మండల పార్టీ అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,ములకలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పాలగిరి సిద్ధ,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డిలు గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలంరెడ్డి దినేష్ రెడ్డి టిడిపిలో చురుకైన యువ నాయకుడు అని,తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులుగా ఆయన తన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాడని కొనియాడారు.అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ సమిష్టి కృషితో తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి జాబితాను సిద్ధం చేసి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి,నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బాల్యవివాహాలు చేయడం చట్ట నిత్య నేరం... సిడిపిఓ భాగ్యమ్మ




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని అంగన్వాడి 1,2 సెంటర్లలో గురువారం బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల పట్ల తల్లిదండ్రులకు ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు పెళ్లి ఈడు రాకముందు బాల్య వివాహాలు చేయడం వంటివి చేయకుండా ఆడపిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అమ్మాయిలకు 18 ఏళ్లు నిండిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత వివాహాలు చేయాలని, అంతకుముందు చేస్తే చట్టరీత్యా నేరం అవుతుందని, రెండేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని రెండు లక్షల రూపాయలు జరిమానా కట్టాల్సి ఉంటుందన్నారు. అలా ఎవరైనా వివాహాలు చేస్తుంటే అలాంటి విషయాలపై వెంటనే అంగన్వాడి సెంటర్లకు, స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. అలాంటి వివాహాలు ఎవరైనా ప్రోత్సహిస్తే వారిపై కూడా చట్టరీత్యా కేసులు నమోదు చేయబడతాయన్నారు. అనంతరం బాల్య వివాహాలు జరగకుండా చూస్తామని, బాల్య వివాహాలు జరపమని తల్లిదండ్రులతో గుడిలో ప్రమాణం చేయించారు.అన్ని అంగన్వాడి సెంటర్లలో బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలను చేపట్టి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రభావతమ్మ, కార్యకర్తలు ధనలక్ష్మ, రమాదేవి, ఆశ కార్యకర్త ధనలక్ష్మ, హెల్పర్ ప్యారి జాన్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కడప శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహణ




**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప శిల్పారామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 11వ తేదీ నుంచి ప్రత్యేక సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 11, 2026 (ఆదివారం) నుంచి సంక్రాంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 11, 2026 ఆదివారం రోజున ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొడార్ ఇంటర్నేషనల్ స్కూల్ వారి సహకారంతో అందజేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా, పది మందికి కన్సొలేషన్ ప్రైజ్‌లను మలబార్ జువెలర్స్ వారి ద్వారా ప్రత్యేకంగా అందజేయనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని అన్నారు.

ఇక జనవరి 14, 2026 తేదీన భోగి మంటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, జనవరి 15, 2026 తేదీన గంగిరెద్దులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, జనవరి 16, 2026 తేదీన హరిదాసులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు, జనవరి 18, 2026 ఆదివారం రోజున ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాలను నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించి విజయవంతం చేయాలని శిల్పారామం పరిపాలన అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్‌తో పాటు శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రైవేట్ హాస్పిటల్లో గురువారం శ్రీనివాసులు అనే వ్యక్తి చికిత్స కోసం రక్తం తక్కువగా ఉండటంతో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా, వారు వెంటనే స్పందించి మే ఐహెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యుడు బంగి వాండ్ల ఓబులేసు చేత రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, మునీంద్ర, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సుమన్ బాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు కుటుంబ సభ్యులు రక్త దాత బంగివాండ్ల ఓబులేసుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ రైతులకు వరం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టడం రైతులకు వరం లాంటిదని వైసీపీ కడప జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి అన్నారు. వేంపల్లి మండలంలోని పాములూరు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు రాయలసీమ ప్రజలను దృష్టిలో ఉంచుకొని, తాగు సాగునీరు సమస్యలు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో రాయలసీమకు గాలేరు నగరి హంద్రీనీవా తెలుగంగ ప్రాజెక్టులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీటి కోసం వెసులుబాటు కల్పించేందుకు రాయలసీమలో లిఫ్ట్ ఇరిగేషన్ను పెట్టడం జరిగిందన్నారు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 700 కోట్లతో ఇరిగేషన్ పనులు వేగంగాకూడా జరిగాయి అన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన వేముల ఎస్ఐ ప్రవీణ్ కుమార్



**వేముల ,మేజర్‌న్యూస్:** పులివెందుల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మురళీ నాయక్ ఆదేశాల మేరకు ఆర్కే వ్యాలీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉలసయ్య చూశనల తో గురువారం సాయంకాలం వేముల పోలీస్ స్టేషన్ లో వేముల మండలం లోని రౌడీ షీటర్లకు వేముల ఎస్.ఐ పి. ప్రవీణ్ కుమార్ కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టారు.వేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ను వేముల పోలీస్ స్టేషన్ ఆవరణం లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేముల ఎస్.ఐ పి. ప్రవీణ్ కుమార్ రౌడీ షీటర్లను హెచ్చరిస్తూ, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లయితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏ విధమైన చర్యలనైనా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అలాగే వారి కదలికలు మరియు కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలని అన్నారు.

## గండికోట ఉత్సవాలకు హెలికాప్టర్ ప్రయాణం



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలు 2026 లలో పర్యాటకులకు ఒక్క నిమిషం ఆహ్లాదకరమైన అనుభూతి అందించడానికి గండికోటలో మొదటిసారిగా హెలికాప్టర్ రైడ్ ప్రారంభించారు. సూర్య ఇరిగేషన్ విహంగ అడ్వెంచర్స్ వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన హెలికాప్టర్ రైడ్ గురువారం కడప ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. హెలికాప్టర్ ద్వారా కడప నగరం మరియు కడప జిల్లా అందాలు చాలా అద్భుతంగా కనిపిస్తున్నాయని, పర్యాటకులు కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అద్భుతమైన అనుభూతిని పొందగలరని తెలిపారు.

# రెచ్చగొట్టే మాటలు మానుకో

**కోటి రూపాయలు టిడిపి ఆఫర్ చేసిందన్నడం హాస్యాస్పదం**

**నీవు జైల్లో ఉన్నప్పుడు మీ బంధువులు మా దగ్గరికి రాలేదా**

**టిడిపిలోకి వస్తాం అని చెప్పారా లేదో తెలుసుకో**



**పులివెందుల మేజర్‌న్యూస్:** మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ రెచ్చగొట్టే మాటలు మానుకో అని రాష్ట్ర హౌస్ హజ్ డైరెక్టర్ మహబూబ్ బాషా పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి నల్లగారి భాస్కర్ రెడ్డి లు అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కోటి రూపాయలు టిడిపి ఆఫర్ చేసిందనడం చాలా ఆశయాస్పదంగా ఉందన్నారు అలాగే నీవు జైల్లో ఉన్నప్పుడు మీ భార్య మీ బావమరిది శంకర్ మీ మామతో కలిసి మమ్మల్ని బ్రతిమాలలేదా అని ప్రశ్నించారు మా భర్తను కాపాడండి మేము తెలుగుదేశం పార్టీలోకి వస్తాము అని చెప్పారో లేదో తెలియకపోతే మీ ఇంట్లో వారిని అడిగి తెలుసుకోవాలన్నారు ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది అన్నారు నీకే కాదు మాకు కూడా మీసాలు ఉన్నాయి మేము తిప్పుతామన్నారు అభివృద్ధి చేశామని గొప్పలు చెబుతున్నారు రింగ్ రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహాలు పెట్టడం తీయడం మళ్లీ పెట్టడమే అభివృద్ధి అని అనుకుంటున్నారా అని ఎద్దేవా చేశారు. పులివెందులలో పాత బస్టాండ్ అందరికీ ఎంతో సౌకర్యంగా ఉన్న బస్టాండ్ను పగలగొట్టి వర్షం వస్తే బస్టాండ్ నీళ్లు కారే లాగా కొత్త కొత్త బస్టాండ్ లో నిర్మించారన్నారు మినీ సెక్రటేరియట్ పరిస్థితి కూడా అంతే ఏ పని పూర్తిస్థాయిలో చేయలేదన్నారు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వాడిన పదజాలం సరికాదన్నారు. ప్రాజెక్టు పని పూర్తి చేయకుండా కేవలం కమిషన్ల కోసం మీరు ఎలా కొట్లాడారో మాకు తెలుసు అన్నారు కన్ఫర్మేషన్ విషయంలో కూడా హైదరాబాద్ వరకు జరిగిన పంచాయతీలు మాకు తెలియదా అని ప్రశ్నించారు నీకు పూర్తి వివరాలు కావాలంటే మళ్లీ పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తే అప్పుడు తెలియజేస్తామన్నారు వచ్చి ప్రెస్ మీట్లో కులాల మీద ప్రస్తావన తెచ్చారు. వీళ్ళు రాజకీయానికి కులం పేరు వాడుకొని పబ్బం గడుపుకుండే నాయకులు. మేము ఒకటే అంటున్నాము, ?నాకు 49 సంవత్సరాల వయస్సు, ఇక్కడ బెతెల్ చర్చి దగ్గరే నివాసం ఉంటున్నాను. నా గురించి, నా పుట్టుక గురించి ఆ ఏరియాలో ఎవరిని అడిగినా చెబుతారు. నువ్వు కూడా పాత రవీంద్రనాథ్ హైస్కూల్ సమీపంలో, రాజారెడ్డి గారి ఇంటి దగ్గరే ఉన్నావు. నీ పుట్టుక గురించి అక్కడ ప్రజలే చెబుతారు. నీవు ప్రమాణం చేస్తాను అన్నావు కదా, నేను రేపు ఉదయం 11 గంటలకు సుంకులమ్మ దేవాలయం దగ్గరకు ఒక్కడినే వస్తాను. నీకు చేతనైతే వారిని తీసుకువచ్చి ప్రమాణం చేయించు. నువ్వు చర్చికి రమ్మన్నా, మసీదుకు రమ్మన్నా నేను సిద్ధం. అని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామసభే గ్రామ పాలనకు పునాది

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య**




**పోరుమామిళ్ల,, మేజర్‌న్యూస్ :** గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరగాలంటే గ్రామసభలు కచ్చితంగా నిర్వహించాల్సిందేనని జనసేన పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు. గ్రామసభ అంటే కేవలం ఒక అధికారిక సమావేశం కాదని, అది ప్రజల స్వరం నేరుగా పాలనకు చేరే వేదిక అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామసభలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయాన్ని శీలంశెట్టి లక్ష్మయ్య గుర్తు చేశారు. “పాలన గ్రామం నుంచే ప్రారంభం కావాలన్నదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆలోచన. ప్రజల సమస్యలు నేరుగా గ్రామసభలోనే వినిపించి, అక్కడే పరిష్కార దిశగా చర్చ జరగాలని ఆయన పదే పదే చెబుతూ ఉంటారు” అని ఆయన అన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో నివసించే ప్రతి ఓటరు నేరుగా పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు వెల్లడించే అత్యున్నత ప్రజా వేదికే గ్రామసభ అని ఆయన తెలిపారు. “ప్రజలు ప్రశ్నించాలి, అధికారులు సమాధానం చెప్పాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అసలైన రూపం. ఈ ఆలోచనకు పవన్ కళ్యాణ్ పాలనా దృక్పథం పూర్తిగా అనుగుణంగా ఉంది” అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామసభలను సంవత్సరంలో కనీసం నాలుగు సార్లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గణతంత్ర దినోత్సవం, కార్మిక దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి రోజుల్లో గ్రామసభలు తప్పనిసరిగా జరగాలని చెప్పారు. “గ్రామసభలు కాగితాలకే పరిమితం కాకుండా, నిజమైన చర్చకు వేదిక కావాలన్నదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం” అని ఆయన రాజకీయంగా స్పష్టం చేశారు. గ్రామసభకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు సభ్యుడేనని, ప్రతి ఒక్కరికీ మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగే గ్రామసభల్లో ప్రజల మాటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు బాధ్యతతో స్పందించాలని అన్నారు. “ప్రజలతో నేరుగా మాట్లాడే పాలన రావాలన్నదే పవన్ కళ్యాణ్ రాజకీయ లక్ష్యం” అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో త్రాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీ, ఉపాధి హామీ పథకం, పింఛన్లు, రేషన్, గృహ పథకాలు వంటి అంశాలపై చర్చ జరగాలని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ ఆదాయంఉవ్యయాల వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. “ప్రజాధనం ఎలా ఖర్చవుతుందో ప్రజలకే తెలియాలన్న ఆలోచన కూడా పవన్ కళ్యాణ్ పాలనా విధానంలో కీలకం” అని శీలంశెట్టి లక్ష్మయ్య అన్నారు. ప్రత్యేక తేదీల్లో జరిగే గ్రామసభల్లో నిర్దిష్ట అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జనవరి 26న అభివృద్ధి ప్రణాళికలు, మే 1న ఉపాధి పనులు, ఆగస్టు 15న సంక్షేమ పథకాల సమీక్ష, అక్టోబర్ 2న పారిశుధ్యం, సామాజిక తనిఖీ అంశాలపై చర్చ జరగాలని వివరించారు. “ఇలాంటి వ్యవస్థాత్మక గ్రామసభల ద్వారానే బలమైన గ్రామ పాలన సాధ్యమవుతుంది” అని అన్నారు.మొత్తంగా గ్రామసభ ప్రజల చేతుల్లో పాలనను ఉంచే శక్తివంతమైన వేదిక అని శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పేలా, ప్రజలు మాట్లాడితే పాలన మారుతుందని, గ్రామసభలు సజీవంగా మారితే గ్రామాల భవిష్యత్తు కూడా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మృతుని కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం కాలనీకి చెందిన తిప్పన నాగరాజు గుండెపోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియల కోసం 5000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో చరవాణిలో పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని బాధిత కుటుంబానికి మనో ధైర్యాన్నిచ్చారు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకుడు నాగం సుబ్బారెడ్డి మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పరశురాముడు, మల్లెం కొండయ్య, డీలర్ ఎల్లయ్య, మీసాల పెంచలయ్య తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శుక్రవారం
09 జనవరి 2026

# పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు



PRESENT : SRI NISHANT KUMAR., I.A.S.
Rc.No.02/E1/GP Buildings/2025 Dated: 23-12-2025

| | | |
|---|---|---|
| Sub: | | PR&RD-MGNREGS-AP-Annmayya District- Sambepalle, Madanap Kalikiri and Chitvel Mandals for taking up infra rural Connectivity MGNREGS funds-Administrative sanctions for the 6 works-with an esti cost of Rs.192.00 Lakhs - Requested - Regarding. |
| Ref: | 1. | Circular Memo No.2751505/RGSA/2024-SPC-PRRD-Part(1) dt.25.08.2025 Commissioner ,PR&RD, Vijayawada. |
| | 2. | Roc.No.3244/2025-A, dt. 19.12.2025 of the DPO, Annamayya District. |

& & &

ORDER:

It is submitted that, in the reference 1st and 2nd cited District Panchayath Raj Officer, Annamayya District, Rayachoty submitted under material component of MGNREGS Programme, to up the works under MGNREGS material component.

Administrative sanction is hereby accorded for the followi Buildings 6 works-with an estimated cost of Rs.192.00 Lakhs Material component of MGNREGS Programme and entruste Engineering Department.

| S.No. | Name of the Mandal | Name of the Work | MGNREGS (Partition) Rs.in lakhs. | Ragas (Partition) Rs.in lakhs. | T Est R l |
|---|---|---|---|---|---|
| 1 | Sambepalle | Construction of Gram Panchayath Building at Adavikammapalle | 7.00 | 25.00 | 3 |
| 2 | Sambepalle | Construction of Gram Panchayath Building at Sadipirallavandlapalle | 7.00 | 25.00 | 3 |
| 3 | Sambepalle | Construction of Gram Panchayath Building at Prakashnagar Colony | 7.00 | 25.00 | 3 |
| 4 | Madanapalle | Construction of Gram Panchayath Building at Malapalle | 7.00 | 25.00 | 3 |
| 5 | Kalikiri | Construction of Gram Panchayath Building at Murrevandlapalle | 7.00 | 25.00 | 3 |
| 6 | Chitvel | Construction of Gram Panchayath Building at C.Kandulavaripalle | 7.00 | 25.00 | 3 |
| | | Total | 42.00 | 150.00 | 19 |

While execution of above works the Concerned Engine Department and Mandal Parishad Development Officer is instr to follow the guidelines given below:

a. The Engineering Departments concerned like Panchayat Raj, Rural Wate Supply & Sanitation etc., shall execute the works as per the Departmen guidelines and MGNREGS guidelines.
b. They Should Maintain Quality in work and proper documentation, and R including 3 Stages Photos.

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం లోని మూడు పంచాయతీ భవనాల నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మండలంలోని పిఎన్ కాలనీ గ్రామపంచాయతీ, అడవి కమ్మపల్లి గ్రామపంచాయతీ, సదిపిరి వాండ్లపల్లి గ్రామపంచాయతీలకు ఒక్కో పంచాయతీకి 32 లక్షల రూపాయల చొప్పున 96 లక్షల రూపాయలు మూడు పంచాయతీలకు నిధులు కేటాయించారు.అందులో ఒక్కో పంచాయతీకి 7 లక్షల రూపాయలు ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు25 లక్షలతో కలిపి ఒక్కో పంచాయితీకి 32 లక్షలు కేటాయించారు. ఈ గ్రామాలలో పంచాయతీ భవనాల నిర్మాణం కొరకు స్థలాలను పరిశీలిస్తున్నట్లు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. స్థలం కేటాయించిన వెంటనే కొత్త భవనాల నిర్మాణాలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

# పిటియం పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి మహేంద్ర



పెద్దతిప్పసముద్రం,మేజర్‌న్యూస్: ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం పోలీస్ స్టేషన్ ను గురువారం మదనపల్లె డిఎస్పి ఎస్ మహేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అయన పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచి, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షంచాలన్నారు.గ్రామాలలో సంక్రాంతి సందర్బంగా జూదాలు, కోడి పందాలు పై ఉక్కు పాదం మోపాలన్నారు. మహిళా సంరక్షణ, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత యాప్ లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మారుమూల గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు స్థానిక మహిళా పోలీసుల సహకారంతో అరికట్టడానికి కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే చిన్నపాటి తగాదాలను సామరస్యంగా పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పచ్చదనం పెంపు పై ఎస్సై తో పాటు సిబ్బందిని ప్రశంసించారు. డిఎస్పి వెంట ములకలచెరువు సీఐ వెంకటేశులు,ఎస్సై పరమేష్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ మురళి సిబ్బంది సిరాజ్,సుబ్రహ్మణ్యం,బావజాన్,నిజాం ఉన్నారు.

# ఘనంగా ప్రారంభం అయిన వారాహి క్రికెట్ టోర్నమెంట్



**పెనగలూరు,మేజర్ న్యూస్;** పెనగలూరు మండలం లో ఎర్రం శెట్టి హరిబాబు రాయల్, కోడిదల సాయికుమార్, గొబ్బూరి హరి ఆహ్వానం మేరకు కొత్తసింగనమల,పెనగలూరు రెండు చోట్ల కన్నుల పండుగగా ప్రారంభమైన వారాహి క్రికెట్ టోర్నమెంట్ ను కేక్ కట్ చేసి క్రీడాకారుల ఆనందోత్సవాల మధ్య టాస్ వేసి మొదటి బంతిని ఆడి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ప్రారంభించారు.ఈ సందర్బంగా సంక్రాశీతి క్రీడలు అందరికి సంతోషాన్ని ఇవ్వాలని ముందుగానే పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఈ క్రార్యక్రమంలో స్థానిక ఎస్సై రఘురాం పాల్గొని బ్యాటింగ్ చేసి అలరించారు, వీరితో పాటు జనసేన సీనియర్ నాయకులు బత్తిన గంగన్న యాదవ్, మాదాసు నరసింహ తదితర అతిధులందరిని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వెంకట్ సచిన్ మిరియాల నాగార్జున, గుత్తి మోహన్, కేత నరసింహ,మొలకల సాయి ,ఏనుగుల శివ,ప్రదీప్ , హరి, జి.శివ, పవన్,తులసి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు,సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

## - గ్రామాల్లో తాగునీటి సమస్యని పరిష్కరించాలి - మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని,ఎవరైనా నాసిరకం విత్తనాలు సరఫరా చేసినా,ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులు,విత్తనాలు విక్రయించినా ఆ షాపులను సీజ్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎంపీడీవో తాజ్ మస్రూర్,వైస్ ఎంపీపీ నందిని తాజ్,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఉపాధిహామి విశ్లేషణలో ఆరు నెలలుగా కూలీలకు ఉపాధి బిల్లులు పడలేదని చర్చకు రావడంతో ఎమ్మెల్యే ఆగ్రహించారు.కూలీపనులు లేకపోవడంతోనే కదా కూలీలు ఉపాధి పనులకు వెళ్లారు,15 రోజులకొకసారి ఇవ్వాల్సిన బిల్లులు ఆరునెలలుగా ఇవ్వకపోతే కూలీలు ఏమి తిని బతకాలని ఏపిఓ చెన్నకేశవులను ఎమ్మెల్యే ప్రశ్నించారు.వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కూలీలకు వెంటనే బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఖాళీగా ఉన్న 16 ఫీల్ట్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలన్నారు.పెంచుపాడు,దొనబైలు,కోళ్లబైలు,మేకలవారిపల్లి తదితర రూరల్ గ్రామాలలో పశువైద్య సేవలు కుంటుపడ్డాయని,తమకు ఫిర్యాదులు అందుతున్నాయని,ఇకనుంచి ప్రతిరోజు పశువైద్య సిబ్బంది లేదా అధికారి ఆయా గ్రామాల్లో పర్యటించి తప్పనిసరిగా పశు వైద్య చికిత్సలు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే సూచించారు.మరోసారి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు.ప్రభుత్వం పశువులకు ఫిమేల్ గర్భధారణ జరిగేందుకు ఇంజక్షన్లను ప్రభుత్వం అందుబాటులో తేవడంతో ఈ విషయాన్ని గ్రామాల్లోని పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో తాగునీటి సమస్య,విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని ముఖ్యంగా కోళ్లబైలు పంచాయతీలో విద్యుత్ తీగలు కింద వేలాడుతుండడంతో ఇటీవల బాలిక విద్యుత్ ఘాతానికి గురై గాయపడిందని వైస్ ఎంపీపి నందినీతాజ్ సభ దృష్టికి తెచ్చారు.వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని,ఎక్కడైనా సరే విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తే దానికి పూర్తి బాధ్యులు విద్యుత్ అధికారులేనని,వారిపై చర్యలకు సిఫారసు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని,వీఆర్వోలు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రజలకు బాధ్యతాయుతంగా మెరుగైన సేవలు అందిస్తూ సకాలంలో వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని,సచివాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ప్రతి ఒక్కరి సమస్యను త్వరితగతిన పరిష్కారం చూపాలని తెలిపారు.కార్యాలయాల్లో లేకుండా ఇష్టానురీతిగా విధులకు హాజరైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో చర్చించిన సమస్యలను పరిష్కరించాలని,రాబోయే సమావేశంలో తిరిగి అవి రిపీట్ కాకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఎంపిపి భర్త వెలుగు చంద్ర,ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# నిస్వార్థమైన ప్రజాసేవకుడు నాగూర్ వలి

## కొనియాడిన కూటమి నేతలు - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ప్రముఖులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజకీయాలలో నిస్వార్థమైన ప్రజాసేవకుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) అని కూటమి నాయకులు ప్రశంసించారు.గురువారం ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం రాయల్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఎస్.రెడ్డి షంషీర్,చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్,గిరీష్ కుమార్,దేవా రమేష్,మడికయ్యల శివాలయం కమిటీ చైర్మన్ వెంకటరమణ,డైరెక్టర్ కళిశం ప్రకాష్ నాయుడు,నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ప్రభాకర్,దేవపట్ల ప్రసాద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,ఆర్టీసీ కార్మికులు ఆయనను శాలువా,పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనతి కాలంలోనే రాజకీయాలలో నాగూర్ వలి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ కార్యకర్తలకు,ప్రజలకు కష్టమొస్తే క్షణం ఆలోచించకుండా వారికి అండగా నిలుస్తున్నాడని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేదోడు,వాదోడుగా ఉంటూ ఆయన దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు.ఆయన సమర్థతను గుర్తించి ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.ఆర్టీసీ డిపోలలో నెలకొన్న సమస్యలు,కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడానికి ఆయన తనదైన కృషి చేస్తున్నారన్నారు.అందరిని చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,తనతోపాటు తన చుట్టూ ఉన్నవారు బాగుండాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న నాగూర్ వలి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు.ఆయన జన్మదిన వేడుకలలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పాసు బుక్కుల పంపిణీని పర్యవేక్షంచిన డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామపంచాయతీలో రాజముద్ర కలిగిన పాసుబుక్కులను పంపిణీ ఎంతవరకు జరిగింది అలాగే పాస్బుక్కులు విషయంలో రైతుల యొక్క మనో వాంఛన గురించి కడప జిల్లా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తెలుసుకున్నారు. అనంతరం వారు రైతులకు తెలియజేస్తూ పాసుబుక్కుల నందు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎమ్మార్వో ఆఫీస్ నందు అర్జీలు పెట్టుకొని సవరించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో మహబూబ్ చాంద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గోపిదిన్నె పంచాయతీకి రూ 2.17 లక్షల ఆదాయం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె సచివాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్,కార్యదర్శి నాగ పద్మజల ఆధ్వర్యంలో చేపల చెరువు వేలం పాటలు నిర్వహించారు. పంచాయతీకి చేపలచెరువు వేలం పాటల ద్వారా రూ 2.17 లక్షల ఆదాయం సమకూరినట్లు సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శివారెడ్డి విలేకరులకు తెలిపారు. గోపిదిన్ని పెద్ద చెరువు రూ1.7 లక్షలు,నల్లచెరువు రూ 30వేలు, మద్దెమ్మ చెరువు రూ45వేలు, ఆవుల చెరువు రూ40వేలు వేలం పాటలో పాటదారులు దక్కించుకున్నారు. మొత్తం చేపల వేలం పాటల ద్వారా రూ 2.17 లక్షలు పంచాయతీకి ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లు ఈశ్వర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, టిడిపి నాయకులు అశోక్,రమణారెడ్డి, జగదీష్, చాంద్ భాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శుక్రవారం
09 జనవరి 2026

## 14న అర్ సిసి మాజీ క్రికెట్ ప్లేయర్స్ ఆత్మీయ క్రికెట్ మ్యాచ్



రాజంపేట మెజార్ న్యూస్ : ఒకప్పుడు రాజంపేట క్రికెట్ క్లబ్ (అర్ సీసీ)కి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. రాయలసీమలోనే ఆర్ సీసీ ప్లేయర్స్ అంటే మిగతా ప్రాంతాల క్రీడాకారులకు వెన్నులో వణుకు పుట్టేది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే సాధారణంగా పూర్వ విద్యార్థులు సంక్రాంతి సందర్భంగా కలుసుకోవడం పరిపాటి. అయితే కొన్ని దశాబ్దాల క్రితం అర్ సీసీ అనే పేరుతో క్రికెట్ ఆడిన కొన్ని తరాల క్రీడాకారులు ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా బోగిపండుగ రోజున ఆత్మీయంగా కలుసుకొని క్రికెట్ మ్యాచ్ ఆడుతుండటం విశేషంగా చెప్పుకోవాలి. ప్రస్తుతం సంక్రాంతి సమీపిస్తుండటంతో ఆత్మీయ ఆట కోసం అర్ సీసీ సీనియర్ ప్లేయర్స్ షేక్ అబ్దుల్లా, పసుపులేటి గోపినాథ్, చిట్వేలి రవికుమార్ లు సన్నాహాలు ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం క్రీడామైదానాన్ని పరిశీలించారు. అలాగే ఆర్ సీసీ వ్యవస్థాపకులు, ఆర్ సీసీ తొలితరం క్రీడాకారులైన ప్రముఖ న్యాయవాది కాశిరెడ్డి గిరిచంద్రారెడ్డిని, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఆత్మీయ క్రీడా మ్యాచ్ కు ఆహ్వానించి, మ్యాచ్ కోసం చేస్తున్న ఏర్పాట్లు వంటి విషయాలను కూడా గిరి చంద్రారెడ్డి, పోలా శ్రీనివాస్ రెడ్డి తో చర్చించారు. ఏది ఏమైనా ఐదు, ఆరు పదుల వయస్సు పైబడి ఉన్న ఆర్ సీసీ క్రీడాకారులు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా సంక్రాంతి సందర్భంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడుతుండటం రాష్ట్రంలోనే చారిత్రాత్మకమైన విషయంగా చెప్పవచ్చు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. డీఎస్పీ మహేంద్ర



పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్: పెద్దతిప్పసముద్రం మండలంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పి మహేంద్ర గురువారం పిటియం పోలీస్ స్టేషన్ల పరిధిలోని నవాబుకోట గ్రామంలో డ్రోన్ కెమెరాతో గ్రామంలో పేకాట కోడిపందాలపై పర్యవేక్షంచారు. అనంతరం గ్రామ ప్రజలకు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామంలో పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణకు పలు కీలక సూచనలు చేశారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తారు. ద్విచక్ర వాహనదారులు ప్రాణరక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన శిక్షలతో పాటు జైలుకు పంపుతామని హెచ్చరించారు. అతివేగం, ఓవర్‌లోడ్ ప్రయాణాలు ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. డీఎస్పీ వెంట సీఐ వెంకటేశులు, ఎస్సై పరమేష్ నాయక్ మరియు సిబ్బంది ఉన్నారు.

## ఫిబ్రవరి 7న నవోదయ ప్రవేశ పరీక్ష

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : జవహర్ నవోదయ పాఠశాలలో 9వ తరగతి,11వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గీత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.11వ తరగతిలో చేరే అభ్యర్థులకు మదనపల్లి పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని,అభ్యర్థులు ఉదయం 10 గంటలకే నిర్ణీత కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.అదేవిధంగా 9వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష జవహర్ నవోదయలో ఒక సెంటర్,మదనపల్లి హోప్ మున్సిపల్ హైస్కూల్లో ఒక సెంటరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అభ్యర్థులకు ఉదయం 11:15 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1:45 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని,ఉదయం 10 గంటలకే సెంటరుకు చేరుకోవాలని సూచించారు.ఇంటర్నెట్ కేంద్రాలలో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## ఎం కే ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



సుండుపల్లె మేజర్‌న్యూస్ : సామాజిక మధ్యమాలైనా వాట్సప్, ట్విట్టర్,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ల నందు అసభ్య చేయడం వలన నిన్ను జీవితం నాశనం అవుతుందని, అలాగే ఏపీకే ఫైల్స్ అప్లికేషన్ ను క్లిక్ చేయడం వల్ల మీ పర్సనల్ యొక్క డేటా అయిపోతాది దాని వల్ల యాక్ చేసినవారు నిన్ను బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బంది పెడతారని, కొన్ని ఉదాహరణలు తెలియజేస్తూ 16 సంవత్సరాల బాలిక సెల్ ఫోన్ ఇవ్వలేదని కోపగ్రిత్రాలయి తల్లి అత్తమార్చిన సంఘటనను గుర్తు చేశారు. తల్లిదండ్రుల పైన గౌరవాన్ని ప్రేమను పెంచుకోవాలని దోషాన్ని పెంచుకోకూడదని అని తెలిపారు. సంబంధం లేని ఫోన్ కాల్స్ ను మాట్లాడడం వల్ల గురవుతారని తెలిపారు. అలాగే బాల్య వివాహాల గురించి తెలియజేస్తూ బాలికలు18 సంవత్సరాల నిండిన తర్వాతే బాలురు 21 సంవత్సరం వివాహం చేసుకోవాలని తెలియజేశారు. అలా కాకుండా మైనర్ వయసున్నప్పుడు వివాహం చేసుకుంటే చట్టరీత్యా నేరస్థులు అవుతారని గుర్తు చేశారు. బాలురు బాలికల పైన అసభ్య సంఘటల కు పాల్పడిన, 18 సంవత్సరాలు లోపు వివాహం చేసుకున్న వారిపైన ఫోక్సో యాక్ట్ చట్టం వర్తిస్తుందని తెలిపారు. అలాగే ప్రేమ వివాహాలను అంటూ అత్యుత్సాహం ప్రవర్తిస్తే నిండు జీవితం బలే అవుతుందని గుర్తు చేశారు. మైనర్ బాలులు డ్రైవింగ్ చేస్తే చట్టరీత్యా నేరము. అలా కాకుండా మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం ఎవరి పేరు మీద ఉంటుందో వాళ్లపైన కేసు నమోదు చేసి బండిని సిజ్ చేస్తామని గుర్తు చేశారు. డ్రైవింగ్ చేస్తే 10,500 జరిమియానా విధించబడుతుందని గుర్తు చేశారు. మత్తు పదార్థాల లై న గంజాయి వాడితే ఎన్ డి పి ఎస్ ఆర్ టి కింద అరెస్టు చేసి చట్టరీత్యా నేరస్తులవుతారు. ఈ పదార్థాలు వాడడం వల్ల ఆరోగ్యం పైన అధిక ప్రభావం చూపి అనారోగ్య పాలవుతారని తెలిపారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల దేశ భవిష్యత్తు కూడా నాశనం అయ్యే ప్రమాదం ఉందని మత్తు పదార్థాలు వాడడం వల్ల బానిసత్వానికి అలవాటు పడి ఆత్మహత్య చేసుకునే ప్రమాదం కూడా ఉందని అలాగే బాధ్యత కలిగిన పౌరుల్లాగా వ్యవహరించి ఎవరైనా ఇలాంటి నటనలు చేస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి ప్రమాదం నుండి కాపాడాలి. ఈ కార్యక్రమంలో కళాశాల పిడి నాగార్జున ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ కళా-జాగృతి బృందం నాటక ప్రదర్శన



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు గురువారం ఉదయం కడపలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో "పోలీస్ కళా-జాగృతి బృందం" ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం ఇన్‌చార్జ్ జి. నరసరామ్ నేతృత్వంలో "ఓ యువతా మేలుకో" అనే నాటకంతో పాటు పాటల, నృత్య ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.కె.దిన్నె సీఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంతో కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంలో ఏర్పడే రుగ్మతలు, వాటివల్ల వచ్చే అనర్థాలను వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వినియోగం, విక్రయం, ఆశ్రయం కల్పించిన వారికి విధించే శిక్షలపై వివరించారు. మత్తుపదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సాయి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని హితవు పలికారు. ఫ్యాక్షన్ జోన్ డబ్ల్యూ.ఎస్.ఐ లక్ష్మదేవి సైబర్ నేరాలు, మహిళా భద్రత అంశాలపై వివరించి శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగిల్ టీం గుణశేఖర్ విద్యార్థులతో కలిసి "యువతా మేలుకో ఉ మత్తు నుంచి తేరుకో", "డ్రగ్స్ వద్దు ఉ జీవితం ముద్దు", "మత్తుపదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకుందాం" అనే నినాదాలు చేయించారు. పోలీస్ కళా-జాగృతి బృందం నాటకాలు, పాటల నృత్య ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో దాదాస్ డీ-అడిక్షన్ సెంటర్ టీమ్ సభ్యులు రామ్మోహన్, దిలీఫ్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్‌తో పాటు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతికతను అందిపుచ్చుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## వై.వి.యు మాజీ ఉపకులపతి డా. కే. కృష్ణా రెడ్డి




చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్. నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను అంది పుచ్చుకొని జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని వై.వి.యు మాజీ ఉపకులపతి డా. కే. కృష్ణా రెడ్డి అన్నారు. కడపలోని కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "టెక్ షేరా" టెక్నోఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు ప్రస్తుతం ఉన్న జ్ఞానంతో సంతృప్తి చెందకుండా, కొత్త ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకొని మరింత విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలన్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటే భవిష్యత్‌లో ఎన్నో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. యం.వి. రత్నమ్మ మాట్లాడుతూ ఇటువంటి టెక్నోఫెస్టుల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత వెలికి వస్తుందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ కే. రాజేశ్వరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులను అభినందించారు. కే.ఎస్.ఆర్.ఎం కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. నాగేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో పాటు దృఢచిత్తం కలిగి ఉంటే ఎంత కఠినమైన లక్ష్యమైనా సాధించవచ్చని సూచించారు. టెక్నోఫెస్ట్ కన్వీనర్ డా. టి. లక్ష్మ నారాయణ మాట్లాడుతూ విచ్చేసిన విద్యార్థినులు పోటీల్లో ఉత్తమంగా ప్రదర్శించి బహుమతులు గెలుచుకోవాలని, బహుమతి లభించకపోయినా పాల్గొని అనుభవాన్ని పొందడం ఎంతో విలువైనదని తెలిపారు. ఈ టెక్నోఫెస్ట్‌లో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, క్విజ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేశారు. జాన్ దేవానంద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.

## విబి జి - రాం జి పథకం పనులు వేగవంతం చేయాలి



రామసముద్రం,మేజర్ న్యూస్ : వికసిత్ భారత్ జి – రాం జి పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పథక సంచాలకులు వెంకటరత్నం సిబ్బందికి ఆదేశాలిచ్చారు.రామసముద్రం మండలంలోని మానేవారిపల్లి పంచాయతీలో వేసిన రోడ్డును పరిశీలించి అక్కడ నాయకులతో మాట్లాడారు.అనంతరం గోపాల్ రెడ్డి,కొబ్బరి తోట,చిట్టెంవారిపల్లిలోని పశువుల షెడ్డు పరిశీలించారు.మండల కేంద్రంలో వికసిత్ జి రాం జి పథక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.కూలీలకు పనులను కల్పించాలని,వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ గూర్చి తెలియజేశారు.ఈ పథకం కింద ఇప్పటి వరకు ఉన్న 100 రోజుల పనిదినాలు 125 రోజులు పనిదినాలుగా ఏప్రిల్ నుండి అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు.నీటి సంరక్షణ,నీటి నిల్వ పనులను చేపట్టాలని ఫారం ఫాండ్,కంపోస్ట్ బిట్స్ చేపట్టాలని తెలిపారు.

## ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మార్వో..



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలంలోని ఆదర్శ పాఠశాలను గురువారం తాసిల్దార్ ప్రదీప్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులను ఉపాధ్యాయులు బోధనపై ఎమ్మార్వో ఆరా తీశారు.అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాజరు పట్టికను పరిశీలించి, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారా లేదా అని చూశారు.మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా, పరిశుభ్రత పాటిస్తున్నారా అని తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాలు విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించి, పాఠ్యాంశాలు సరిగా బోధిస్తున్నారా లేదా అని చూశారు. ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా, పాఠాలు సరిగా చెబుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల సౌకర్యాలు,తరగతి గదులు, వంటగది, పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణలో నాణ్యతను మెరుగుపరచడం.ప్రభుత్వ పథకాలు సరిగా అమలు అవుతున్నాయో లేదో తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యా, భద్రతా వాతావరణాన్ని పరిశీలించారు.ఎమ్మార్వో వెంట సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ మరియు పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## భద్రతా వారోత్సవాల సందర్భంగా పట్టణంలో ప్రమాదాలు లను నివారించాలి

### మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి.. అర్బన్, రూరల్ సిఐలు.. లింగప్ప కృష్ణయ్య..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పురపాలక సంఘం లోని ప్రధాన రహదారుల నందు మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి , సర్కిల్ ఇన్స్పెక్టర్లు లింగప్ప , కృష్ణయ్య మరియు డిపో మేనేజర్ నిరంజన్ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలో ప్రమాదాలు జరగకుండా ఆక్రమణ దారుల కు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ మైదుకూరు రోడ్డు నుండి నెల్లూరు రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేయడం కొరకు నేషనల్ హైవే వారు టెండర్లు పిలవడం జరిగినది అని అదేవిధంగా ఆక్రమిత స్థలాల నందు నిర్మించిన కట్టడాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానికులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణలపై తనిఖీలు

### అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



తొండూరు మేజర్ న్యూస్ :-మండల కేంద్రమైన తొండూరు లో ఈరోజు ఎరువులుపురుగు మందుల దుకాణలపై వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ రాంమోహన్ రెడ్డి.మండల వ్యవసాయశాఖ అధికారి ఎ రాజు తనిఖీ లు నిర్వహించడం జరిగింది.మన గ్రోమోర్ సెంటర్ మరియు నాగమణి ఎరువు దుకాణలపైస్టాక్ రిజిస్టర్. బిల్ బుక్. ఇన్వాయిస్. లైసెన్స్.పరిశీలించి నాగమణి ఎరువు దుకాణం లో ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ లేకుండా అమ్ముతున్న పురుగుల మందులు మరియు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయక పోవడంతో కారణాలతో 21రోజులు వరకు సుమారు1.86.360 విలువ గల పురుగుల మందులు స్టాక్ అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి ఐడిబిఐ బ్యాంక్ భారీ సాయం

### రూ.2.80 లక్షల విలువ గల ఫర్నీచర్ వితరణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి,ఐడిబిఐ బ్యాంక్ గురువారం భారీ సాయం అందించింది.మదనపల్లి ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ జొన్నలగడ్డ సురేష్,చిత్తూరు బ్యాంకు మేనేజర్ వేలాయన్,ఫీల్డ్ ఆఫీసర్ నారాయణ,అముల్ కుమార్ తదితరులు సిఎస్ఆర్ నిధులతో రూ.2.80 లక్షల విలువైన ఫర్నిచర్ ను ఆస్పత్రికి సాయంగా అందజేశారు.10 వీల్ ఛైర్స్,5 స్ట్రెచర్లు,5 త్రీ సీటర్ బెంచ లు,4 ఇన్వర్టర్ బ్యాటరీస్,10 ఫ్యాన్లను జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేష్,ఆర్ఎంఓ షకూర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఐడిబీఐ మేనేజర్ జొన్నలగడ్డ సురేష్ మాట్లాడుతూ పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రిలో తమఅబశ్రీశ్రీవంతు బాధ్యతగా రోగులకు ఉపయోగకరంగా ఉండే ఫర్నీచరును అందజేయడం జరిగిందన్నారు.వీటిని పేద రోగుల సౌకర్యం వినియోగించాలని,భవిష్యత్తు లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేష్ మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు నిర్వాహకులు పెద్దమనసుతో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రోగులకు ఉపయోగపడే ఫర్నిచర్ వితరణగా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దీంతో ఆస్పత్రిలో కొంత మేర పర్నీచర్ కొరత తీరిందన్నారు.పేదరోగులకు మెరుగైనఅబశ్రీశ్రీ వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఐడిబీఐ బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే 12 తర్వాత సమ్మెలోకి వెళ్తాం

### - సీఐటీయు ఆధ్వర్యంలో 108 ఉద్యోగుల నిరసన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ నెల 12వ తేదీ తర్వాత ఏ క్షణమైన సమ్మెకు వెళ్తామని 108 కాంట్రాక్ట్ ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.రామాంజులు,జిల్లా అధ్యక్షులు రమణ యాదవ్,ప్రధాన కార్యదర్శి బీవీ చలపతిలు పేర్కొన్నారు.గురువారం 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన అనంతరం డి.ఆర్.ఓ మధుసూదన్ రావుకు సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వేతనం రూ.4,000 లు పెంచుతూ జి.ఓ నంబర్ 49 ఇచ్చినప్పటికి పూర్తిస్థాయి వేతనం అమలు చేయకుండా కేవలం రూ.2 వేలే ఇవ్వడం సరికాదన్నారు.ఉద్యోగుల వేతనం నుండి పిఎఫ్ కట్ చేసుకుని యాజమాన్యం వాటా పిఎఫ్ బ్యాంక్ ఖాతాకు జమచేయకపోవడం ఉద్యోగులను మోసం చేసే దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు.ఒక్కొక్క నెలలో కొందరికి కారణం తెలపకుండా వేతనం తగ్గించి ఇస్తున్నారని,కనీసం పేస్లిప్ కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్నా,భవ్య యాజమాన్యంపై అధికారుల చర్యలు శూన్యమని,చిన్నచిన్న కారణాలు చూపి ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు 18 ఏళ్ల నుండి సర్వీసు ఉన్న వారికి మళ్ళీ పరీక్ష నెగ్గడం ద్వారా నియామకం పొడిగిస్తామనడం ఉద్యోగ భద్రత గాల్లో దీపంలా ఉందన్నారు.వెంటనే పరీక్షలు రద్దు చేసి,5 ఏళ్ల సర్వీస్ ఉన్న వారికి స్లాబ్ అప్గ్రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రిలీవింగ్ బిల్లులు,ఐటీ డి ఏ అలవెన్స్ లు క్రమం తప్పకుండ ఇవ్వాలన్నారు.క్యాజువల్ లీవులు,పండుగ సెలవులు అమలు చేయాలని పేర్కొన్నారు.పనిచేసే ప్రదేశంలో షెల్టర్ వాహన క్లీనింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని, 8 గంటలు పని అమలు చేయాలని కోరారు.వాహన మరమ్మతులు సిబ్బంది కాకుండా ప్రభుత్వం చేయించి సిబ్బందికి అప్పుల ఉపశమనం కలిగించాలని కోరారు.జిల్లాకు ఒకటి కాకుండా డివిజన్ కి ఒక గ్యారేజ్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండ 108 సిబ్బంది పాల్గొన్నారు.

## వేముల సర్పంచ్ సాకే రామాంజనమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎంపీ అవినాష్ రెడ్డి

### ఖాజాబీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ - రామాంజనమ్మ,ఖాజాబీ కుటుంబాలకు అండగా ఉంటాం అవినాష్ రెడ్డి





**వేముల మేజర్న్యూస్ :** వేముల మండలం వేముల సర్పంచ్ సాకే రామాంజనమ్మ(38) ఇటీవల స్వర్గస్థులు అవ్వడం తో విషయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం వేముల లోని వారి స్వగృహం కి చేరుకొని సర్పంచ్ సాకే రామాంజనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్పంచ్ సాకే రామాంజనమ్మ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి కుటుంబాన్ని ఓదార్చి సానుభూతిని తెలియజేశారు.అనంతరం సర్పంచ్ భర్త గంగులయ్య (నాగప్ప),కుమారుడు చంటి నీ ఓదార్చి ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండాలి అని అన్నివిధాల అండగా ఉంటాం అని,పార్టీ పరంగా అన్నివిధాల అండగా ఉంటాం అని తెలియజేశారు.చిన్న వయస్సు లోనే సర్పంచ్ గా పదవి చేపట్టి ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తించారు అని వేముల ను అభివృద్ధి బాటలో నడిపారు అని రామాంజనమ్మ సేవలను గుర్తు చేసుకున్నారు.

**ఖాజాబీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ**

వేముల మండలం వేముల గ్రామం కి చెందిన ముస్లిం మైనారిటీ యువనాయకులు షేక్ ముస్కిన్ వల్లి తల్లి ఖజాబీ(అబ్దుల్ భార్య) ఇటీవల స్వర్గస్థులు అవ్వడం తో విషయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి వారి స్వగృహం కి చేరుకొని ఖజాబీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కుమారుడు ముస్కిన్ వల్లి నీ ఓదార్చి యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం అన్నివిధాల అండగా ఉంటాం అని ధైర్యంగా ఉండాలి అని అన్నారు. అనంతరం గాజుల అబ్దుల్ పెద్ద అన్న ముస్కిన్ వల్లి ఇటీవల గుండెకు బై పాస్ సర్జరీ చేయించుకోవడం తో ఆయను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణరెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రామిరెడ్డి,రామ సుబ్బారెడ్డి,బస్ సుబ్బారెడ్డి,రాఘవ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నాగభూషణం,నారాయణ స్వామి,పోరెడ్డి సుబ్బారెడ్డి,సర్పంచ్ శ్రీను,కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్,అర్జున,మున్నీరు,రాఘువేశ్వర,సూర్యుడు, సోహైల్,పెద్ద నాగప్ప, సహదేవుడు, జర్మీయా, ప్రసాద్,ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## అధిక టికెట్ ధరల వసూలు ఆపాలి

### వినోదం పేరుతో ప్రజల దోపిడీ
### డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్



**కడప, ఎద్యుకేషన్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విడుదలవుతున్న సినిమాల పేరుతో ప్రజల నుంచి అధిక టికెట్ ధరలు వసూలు చేయడాన్ని తక్షణమే ఆపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, పండుగ సమయంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కుటుంబాలతో కలిసి ఆనందంగా సినిమాలు చూడాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. టికెట్ ధరలను రూ.500 నుంచి రూ.1000 వరకు నిర్ణయించి ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారని విమర్శించారు. భారీ బడ్జెట్ సినిమాల పేరుతో సినిమా నిర్మాతలు ప్రభుత్వాలను ఆశ్రయించి టికెట్ ధరల పెంపునకు అనుమతులు పొందుతున్నారని, ప్రభుత్వాలు కూడా ఇందుకు సహకరిస్తున్నాయని ఆరోపించారు. అధిక టికెట్ ధరలు భరించలేక సామాన్యుడు పైరసీ వైపు మొగ్గు చూపుతున్నాడని తెలిపారు. అలాగే థియేటర్ యాజమాన్యాలు పార్కింగ్ ఫీజులు వసూలు చేయరాదన్న నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఉల్లంఘిస్తున్నాయని, థియేటర్లలో తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ ధరలు వసూలు చేస్తున్న సినిమా థియేటర్లపై తక్షణమే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డీవైఎఫ్ఐ డిమాండ్ చేస్తోందని తెలిపారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు

### తిరుమలయ్య కుటుంబానికి పరామర్శ



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకుంటూ మరోవైపు ప్రమాదంలో మరణించిన శ్రీకాంత్ తండ్రి తిరుమల య్య కుటుంబాన్ని పరామర్శించారు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నంది పల్లె గ్రామం వద్ద తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలను సుధాకర్ యాదవ్ బ్యాట్ పట్టి పోటీలను ప్రారంభించారు గెలుపొందిన విజేతలకు 50 వేల రూపాయలు 30 వేల రూపాయలు 10000 రూపాయలు బహుమతిగా మల్లికార్జునరెడ్డి అందించనున్నారు. బ్రహ్మంగారిమఠం టౌన్ లో స్మశాన వాటిక కు మంజూరైన 40 లక్షల రూపాయల నిధుల తో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గంగిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నారైజిఎస్ ద్వార 20 లక్షల రూపాయల తో నిర్మాణం చేసిన సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో సుధాకర్ యాదవ్ తో పాటు పంచాయతీరాజ్ డిఇ మధుసూదన్ ఎంపీడీవో రామచంద్ర రెడ్డి ఎస్ఐ శివప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర సహకార సంఘం అధ్యక్షుడు సాంబ శివారెడ్డి పూజా శివ సుధాకర్ పెద్ద నాయకులు ఉన్నారు

తిరుమలయ్య కుటుంబానికి పరామర్శ....

ఈమధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ తండ్రి తిరుమలయ్యను వారి కుటుంబ సభ్యులను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు పార్టీ సానుభూతిపరులు తిరుమలయ్య కుటుంబాన్ని అని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు శ్రీకాంత్ ఎలా చనిపోయాడు అన్న విషయంపైఆరా తీశారు.

## అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలు..!

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హై స్కూల్ నందు. ఉదయం 9 కి సంక్రాంతి సంబరాల సందర్భంగా వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ ప్రారంభమవుతాయని బద్వేలు అఖిలభారత రెడ్డి సంఘం వారు తెలిపారు బద్వేలు వారు నిర్వహించే వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలలో నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొనవచ్చునని వాలీబాల్ పోటీల్లో పాల్గొనే టీమ్ లు 500 ఎంట్రీ రుసుము చెల్లించవలచి ఉంటుందని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు ఈ ఓపెన్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే టీమ్ లు వారి యొక్క టీం పేరు ఊరు నమోదు చేసుకోవాలని అదేవిధంగా విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, నగదు ఇవ్వడం జరుగుతుందని



తెలిపారు అదే విధంగా. ఈ పోటీలలో పాల్గొనే యువకులు జనవరి 10 తేదీ లోపల ఈ ఫోన్ నెంబర్ 7013244794 కు ఫోన్ ఫోన్ చేచి మీ యొక్క టీం పేరు, ఊరు నమోదు చేసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అఖిల భారత రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## పాఠశాలల, కళాశాలల బస్సు డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** పాఠశాల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్లకు పోలీస్ అధికారులు గురువారం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి.డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదు. నిబంధనలను ఉల్లంఘించిన ఆటోలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యోగాతో మానసిక దృఢత్వం సాధ్యం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం విభాగం – 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో యన్ యస్ యస్ స్పెషల్ క్యాంపులో భాగంగా చివరి రోజు యోగా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమన్గౌరవ అధ్యక్షులు ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ యోగాతో మానసిక దృఢత్వం సాధ్యమని మరియు యోగా మన దేశ వారసత్వ సంపదని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను నిత్యం అనుసరించడం ద్వారా జీవితంలో సత్ఫలితాలు పొందుతారని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా యోగా గురువు శోభన్ బాబును సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు,



అధ్యాపకులు డాక్టర్ సులోచన, కళ్యాణ్ కుమార్, డాక్టర్ వెంకట రావు, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ సబిత, పర్వీన్ ,యంబడి ఈశ్వరయ్య, శ్రీనివాసులు, మరియు యన్ యస్ యస్ వాలంటీర్లు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 17వ తేదీ నుంచి గ్రామాలలో స్వచ్ఛ రథం

- పాత వస్తువులు తీసుకోవడం, నిత్యావసర వస్తువులు అందజేయడం
- పోడి చెత్త ను వేరువేరుగా సేకరించుము
- ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలో 17వ తేదీ నుంచి మన గ్రామాలలో స్వచ్ఛ రథం వస్తుందని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి గ్రామాలలో స్వచ్ఛ రథం వస్తుందని ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల నుంచి మీ వస్తువులను సేకరించి అందుకు సమానమైన నిత్యవసర వస్తువులు అందజేయబడినని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, పాల ప్యాకెట్ కవర్లు, ప్యాకింగ్ కవర్లు , న్యూస్ పేపర్లు, ఇనుము, పుస్తకములు,అగ్గిపెట్టెలు , మందు బాటిల్లు, వంటి వస్తువులు తీసుకుని, స్వచ్ఛ రథం వారు కొబ్బరి నూనె బాటిల్స్, సర్ఫ్ ప్యాకెట్ , బట్టల సబ్బులు,టీ, బ్రూ కాఫీ ప్యాకెట్స్, లేస్ ప్యాకెట్లు, పేస్టులు , క్యాంపు ప్యాకెట్లు, టూత్ బ్రష్ లు, పెన్నులు , పెన్సిల్ లు, గోధుమపిండి , వేరుశనగ గుళ్ళు, కందిపప్పు , వంటి వస్తువులు ఇవ్వబడును ఆయన తెలిపారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శిలకు సూచించారు. కావున స్వచ్ఛ రథం కార్యక్రమమునకు పూర్తి సహకారం అందజేసి, చెత్త నుండి సంపదకు నుండి మన గ్రామ పరిశుభ్రతను కాపాడుదామని ప్రజలకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో మూలే వెంకటరమణారెడ్డి, అన్ని గ్రామా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నూతన మండల కమిటీ ఏర్పాటు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశం ఈ సమావేశంలో సమితి నిర్మాణం పైన సుదీర్ఘమైనా చర్చ జరిగింది. మహాజన నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నూతన మండల కమిటీ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జాతీయ నాయకులు, ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఇన్చార్జ్ గుండాల ఈశ్వరయ్య మాదిగ ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి సభ అధ్యక్షులు తులసి రాములు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మాతయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బాలయ్య మాదిగ ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఆవుల రాజా మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా చాపాటి నాగరాజు మాదిగ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హరి మాదిగ, ప్రధాన కార్యదర్శి భార్గవ్, కోశాధికారి వెంకీ,కార్యవర్గ సభ్యులు వంశీ, రవి లను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షులుగా సగబాల ఓబులేసు మాదిగని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీను మాదిగ, కార్యదర్శులు చిన్న వెంకటేశ్, ప్రచార కార్యదర్శి పి. వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ చంద్రశేఖర్ లను, ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షులుగా చెవుల భాస్కర్, భార్గవ్ ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడిగా యాడికి తరుణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి

## కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని, ప్రకృతి ప్రసాదించిన వరమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. 1980లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య 150 అడుగుల ఎత్తులో నిర్మించే విధంగా ఆ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారన్నారు. అలాగే 2004లో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన హయాంలో రూ.2300 కోట్లు, ఆ తర్వాత రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో రూ.2836 కోట్లు ఆ ప్రాజెక్ట్ మీద ఖర్చు చేశారన్నారు. దాదాపు 32 శాతం పనులు పూర్తి అయ్యాయని, 90 శాతం అనుమతులు కూడా వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం జరిగిందన్నారు. అప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింటే 2016 నాటికి అన్ని విధాల పూర్తేయి ఉండేదన్నారు. దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు రావడంతో ఆ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగుతున్నట్లు మండిపడ్డారు. ఆ ప్రాజెక్ట్ ని 150 అడుగుల ఎత్తుకు నిర్మిస్తేనే ఉపయోగం ఉంటుందన్నారు. 135 అడుగులకే పరిమితం చేస్తే కట్టిన, కొట్టకపోయినా ఒకటే అన్నారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు అథరిటీ కార్యాలయాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే రాజమండ్రికి తరలించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన చిన్నచౌకు సి.ఐ ఓబులేసు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో గురువారం అప్సర సర్కిల్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలకు కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చివేసి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు సహకరించాలని చిన్నచౌకు సి.ఐ ఓబులేసు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాయపల్లిలో ఘనంగా 179వ త్యాగరాజు స్వామి ఆరాధన



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగాయపల్లి గ్రామంలో 179వ శ్రీ సద్గురు త్యాగరాజు స్వామి ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు, భజనలు, హారతులు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు, గ్రామోత్సవ కార్యక్రమంలో త్యాగరాజు స్వామి భక్త బృందం సభ్యులతో పాటు గంగాయపల్లి గ్రామస్థులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి కీర్తనలు, భక్తిగీతాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, త్యాగరాజు స్వామి బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకమని వక్తలు పేర్కొంటూ, ఆయన సంగీత సేవ భారతదేశానికి గర్వకారణమని తెలిపారు..

# హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాల పంపిణీ



**కాశినాయన,మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని బాలాయపల్లె గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలను, హరిత ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు, ప్రధానోపాధ్యాయులు చల్లా, దస్తగిరి బాబు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి, ఓ. నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు, నాలుగు, ఐదు, తరగతులు చదువుతున్న సుమారు 25 మంది విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి మనోధైర్యాన్ని నింపేందుకు ఈ పోటీ తత్వ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. అందులో ముఖ్యంగా గణితం, సైన్స్, విభాగాలలో విద్యార్థులు భయపడక చక్కటి నైపుణ్యతను ప్రదర్శిస్తున్నారని ఆమె ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసింవలి పాల్గొన్నారు.

# 104 సేవలు సద్వినియోగం చేసుకోండి

## నరసాపురం మెడికల్ ఆఫీసర్, డాక్టర్ పుష్ప



**కాశినాయన మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఏర్పాటు చేసిన 104 సేవలు ఎంతో ఉపయోగకరమని నర్సాపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .పుష్ప అన్నారు. గురువారం గొంటు వారిపల్లి, బాలాయపల్లి, సచివాలయ పరిధిలో 104 సేవలను ఏర్పాటు చేశారు. ప్రతినెల రెండవ గురువారం ఈ ఆరోగ్య సేవలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ షుగర్ లాంటి వారికి తగిన ప్రాథమిక చికిత్సను అందిస్తామన్నారు. అలాగే ప్రతినెల 9వ తేదీ ప్రధానమంత్రి సురక్ష ఆరోగ్య పథకం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 25 మంది ఓపి రాగా అందులో బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, ఉన్నవారికి చికిత్సలు అందించమన్నారు. ఈ సచివాలయ పరిధిలో బిపి ఉన్నవారు 56 మంది షుగర్ 48 మంది, గర్భిణీ స్త్రీలు 27 మంది, ఒక శ్యామ్ మ్యామ్ పిల్ల ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొంటవారి పల్లి సచివాలయ సిహెచ్ఓ బి. నాగ శిరీష, ఏఎన్ఎం. లలిత కుమారి, ఆశ వర్కర్ కె .మేరీ హేమలత, ఎస్. అనూష తదితరులు పాల్గొన్నారు.

# బాలాయపల్లెలో యూనిఫైడ్ కుటుంబ సర్వే



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని బాలాయపల్లి గ్రామంలో యూనిఫైడ్ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ముని కుమారి , సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రజలతో మాట్లాడుతూ ఈ సర్వే వల్ల మీ కుటుంబ వివరాలు అన్నింటిని ప్రభుత్వ దృష్టికి పోతుందని తద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆమె తెలిపారు. అయితే ప్రతిరోజు ఈ సర్వేలో ఐదు లేక ఆరు కుటుంబాల వారు మాత్రమే చేసుకుంటున్నారని వారు తెలిపారు.

# గంగాయపల్లిలో పాడైన చేతి బోరింగులకు పునరుజ్జీవం

## సేవాసంస్థల సహకారంతో గ్రామానికి నీటి సౌకర్యం



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గంగాయపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం సమీపంలో ఉన్న చేతి బోరింగు గత కొన్ని సంవత్సరాలుగా పాడైపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు, కేవలం కుళాయి నీళ్లపైనే ఆధారపడాల్సి రావడంతో కరెంట్ లేని సమయాల్లో, అలాగే కుళాయిలకు మరమ్మతులు వచ్చిన సందర్భాల్లో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది, ఈ సమస్యను గమనించిన మనం మన గ్రామం సేవాసమితి ప్రెసిడెంట్ ముడిమల్ల పెంచల్ రెడ్డి, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ దృష్టికి విషయం వెళ్లడంతో, అగాపే ఫౌండేషన్ చైర్మన్ జాన్ సహకారంతో గురువారం పాడైపోయిన చేతి బోరింగును మరమ్మతులు చేయించారు, దీంతో గ్రామ ప్రజలకు మళ్లీ త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది, ఈ సందర్భంగా పెంచల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల మౌలిక అవసరాలను తీర్చడమే సేవాసంస్థల లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు..

# సంక్రాంతి వేళ అప్రమత్తత అవసరం

## దొంగతనాల నివారణకు డిఎస్పీ సూచనలు



ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పండుగ సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన సొత్తు మరియు నివాసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని డిఎస్పి పి.భావన కోరారు. నేరాల నియంత్రణ, దొంగతనాలు అరికట్టడమే లక్ష్యంగా పలు కీలక సూచనలు జారీ చేశారు. ఊర్లకు వెళ్లే వారు తమ ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదు మరియు ఇతర విలువైన సామాగ్రిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఇది పగలు మరియు రాత్రి సమయాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలను గుర్తించడంలో పోలీసులకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పండుగకు ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. ఇంటికి తాళం వేసినట్లు బయట వ్యక్తులకు స్పష్టంగా తెలియకుండా జాగ్రత్త పడాలని నమ్మకస్తులైన పొరుగు వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని కోరారు. మీ పరిసరాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడే 'అటెన్షన్ డైవర్షన్ల ముఠాలు తిరుగుతున్నట్లు సమాచారం ఉందని, ముఖ్యంగా వారపు సంతలు, బ్యాంకులు, గ్రామ ఉత్సవాలు, రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో ఈ ముఠాలు చురుగ్గా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని బ్యాంకుల వద్ద లేదా రద్దీ ప్రదేశాల్లో ఎవరైనా మీ దుస్తులపై మురికి పడిందని చెప్పినా, డబ్బులు కింద పడ్డాయని చెప్పినా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల రక్షణే మా ప్రాధాన్యత పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని ప్రజలు పోలీసులతో సహకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పండుగను సురక్షతంగా జరుపుకోవాలని తెలిపారు.

# తల్లిని మోసం చేసిన కుమారుడు బాలాయపల్లె వద్దే పోగు ఓబయ్య

**కాశినాయన,మేజర్‌న్యూస్:** మండలంలోని బాలాయపల్లి గ్రామానికి చెందిన వద్దే పోగు మరియమ్మ కుమారుడు వద్దే పోగు . ఓబయ్య తమ తల్లి పేరు మీద ఉన్న 96 సెంట్లు భూమిని 60 సెంట్లు తన పేరు మీద ఆన్లైన్లో చేసుకున్నాడని ఆమె తాసిల్దారు కార్యాలయం ఎదుట వాపోయింది. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుక పోతామని కార్యాలయం దగ్గర ధర్నా చేస్తారని ఆమె తెలిపారు.